DATE: 18-06-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

prajamantalu.com

సంపుటి(Volume) : 3
సంచిక(Issue) : 67

పేజీలు - 08
వెల: రూ 5/-

శనివారం 18 జూన్, 2022



ఎన్‌సీడీసీ నుంచి గ్రీన్ సిగ్నల్
గొర్రెల పథకానికి ఆమోదం 2లో




జగిత్యాల జిల్లాలో వైద్య కళాశాల ఏర్పాటు చేస్తున్న
సీఎం కేసీఆర్ కతజ్ఞత ఏకగ్రీవ తీర్మానం 5లో

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అగ్నిపథ్ స్కీంపై నిరసన జ్వాలలు రగులుతున్నాయి. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో అగ్నిపథ్ స్కీంకు వ్యతిరేకంగా ఆందోళనకారులు చేపట్టిన నిరసనకాండ తీవ్ర ఉద్రికత్తలకు దారితీసింది. ఈ ఘటనలో భారీగా ఆస్తినష్టం వాటిల్లడమే కాకుండా.. పోలీసుల కాల్పుల్లో ఓ యువకుడు మృతి చెందాడు. అంతేకాకుండా మరికొంత మందికి తీవ్రగాయాలయ్యాయి. అయితే ఈ ఘటనపై రైల్వే పోలీసులు వివరాలు వెల్లడిస్తూ.. ఉదయం 9 గంటలకు స్టేషన్‌లోకి 300 మంది ఆందోళనకారులు సాధారణ ప్రయాణికులలా గేట్ నెం 3 నుండి వచ్చినట్లు తెలిపారు. అయితే స్టేషన్ లోకి ఎంటర్ కాగానే అగ్నిపథ్ స్కీంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంతలోనే.. సడెన్‌గా కర్రలు, రాడ్లతో సుమారు 2000 మంది ఆందోళనకారులు స్టేషన్‌లోకి ప్రవేశించి.. ట్రైన్స్ పై దాడి చేసి సామాగ్రిని ధ్వంసం చేసినట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

# 'అగ్నిపథ్'

## రణరంగంగా మారిన సికింద్రాబాద్ స్టేషన్

## అగ్నిపథ్ ఆందోళనకారుల దాడితో బుగ్గి

## పలు రైళ్లకు, బోగీలకు, వాహనాలకు నిప్పు

## దాడులతో వాహనాలు ధ్వంసం.. ప్రయాణికుల పరుగు

## పోలీస్ కాల్పుల్లో ఒక్కరు మృతి.. పలువురికి గాయాలు

## అల్లర్లతో సంబంధం లేదన్న ఎన్ఎస్‌యూఐ

**హైదరాబాద్,జూన్17:** సికింద్రాబాద్ స్టేషన్ రణరంగంగా మారింది. అగ్నిపథ్‌తో తమ జీవితాలతో ఆడుకోవద్దంటూ ఆర్మీ అభ్యర్థులు సికింద్రాబాద్ స్టేషన్‌లో బీభత్సం సృష్టించారు. ఒక్కసారిగా విరుచుకు పడిన విద్యార్థులతో రైల్వే స్టేషన్ ప్రాంగణం, ప్లాట్‌ఫారమ్స్‌ల దగ్గర యుద్ధవాతావరణం నెలకొంది. అరంగట పాటు కొనసాగిన ఆందోళనతో రైలు బోగీలు మంటల్లో మాడిమసయ్యాయి. పరిస్థితిని అదుపులోకి తీసుకుని వచ్చేందుకు రైల్వే స్టేషన్‌లో ఆందోళనకారులపై పోలీసులు 15 రౌండ్ల కాల్పులు జరిపారు. పోలీసుల కాల్పుల్లో ఆందోళనకారులకు గాయాలయ్యాయి. ఈ కాల్పుల్లో ఇద్దరు మృతిచెందారు. ఆందోళనకారుల దాడిలో పార్సిల్ కార్యాలయంలో ఉన్న బైకులు, ఇతర సామన్లు అగ్నికి ఆహుతి అయ్యాయి. రైల్వేట్రాక్, ఎ÷-లాట్‌ఫామ్‌లు గందరగోళంగా మారిపోయాయి. వందల కోట్ల రూపాయల ఆస్తి నష్టం జరిగింది. ఏం జరుగుతుందో తెలియక అక్కడికి వచ్చిన ప్రయాణికులు ప్రాణభయంతో పరుగులు తీశారు. అగ్నిపథ్‌కు వ్యతిరేకంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో జరిగిన ఆందోళనలు తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. ఆందోళనకారులు స్టేషన్‌లో విధ్వంసానికి - మిగతా 2లో

## ఆందోళనలపై కేంద్రం
# అప్రమత్తం

- రైల్వే స్టేషన్లకు భారీ భద్రత
- ఖాజీపేట, వరంగల్ స్టేషన్లలో భద్రత పెంపు
- కేంద్రం ఆదేశాలతో మోహరించిన బలగాలు
- సికింద్రాబాద్ పరిధిలో 71 రైళ్లను రద్దు
- ఎంఎంటీఎస్ రైళ్లను కూడా రద్ద చేసిన రైల్వే
- రవాణ స్తంబించడంతో ప్రయాణికుల ఇబ్బందులు
- ఢిల్లీ మెట్రో స్టేషన్లు మూసివేత

**న్యూఢిల్లీ,జూన్17:** అగ్నిపథ్ ఆందోళనలపై కేంద్రం అప్రమత్తమైంది. దేశ వ్యాప్తంగా రైల్వే స్టేషన్లకు భద్రతను పెంచింది. రైల్వే స్టేషన్ల దగ్గర భారీగా పోలీసులను మోహరించింది. అగ్నిపథ్‌కు వ్యతిరేకంగా కొనసాగుతున్న నిరసనలపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. ఆర్మీ అభ్యర్థులు ఆందోళన చెందవద్దని, అగ్నిపథ్ వల్ల యువతకు ప్రయోజనమని తెలిపారు. అగ్నిపథ్ ఆందోళనపై నితిన్ గడ్కరీ స్పందించారు. అగ్నిపథ్‌ను యువత సరిగా అర్థం చేసుకోవాలని సూచించారు. నాలుగేళ్ల తర్వాత ఉద్యోగం పోతుందని - మిగతా 2లో

## అగ్నిపథ్ పథకంపై దేశవ్యాప్తంగా
# ఆందోళనలు

- నాలుగేళ్ల తర్వాత 75 శాతం మంది నిరుద్యోగులు
- పథకాన్ని రద్దు చేయాలని నిరుద్యోగ యువత ఆందోళన
- నేటినుంచి ఆందోళనలకు ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ పిలుపు
- అగ్నిపథ్ పథకంపై నిరసలన వెల్లువ
- మధురలో రాళ్లదాడికి దిగిన నిరసనకారులు
- ఒడిషాలో యువకుడి ఆత్మహత్య

**న్యూఢిల్లీ,జూన్17:** సైనిక నియామకాల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అగ్నిపథ్ పథకంపై దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. నాలుగేళ్ల తర్వాత 75 శాతం మందిని నిరుద్యోగులుగా మార్చే ఈ పథకం వద్దని, పాత పద్ధతిలోనే నియామక పక్రియ - మిగతా 2లో

# కాల్పుల్లో మరణించిన యువకుడు

- వరంగల్‌కు చెందిన రాకేశ్‌గా గుర్తింపు
- కాల్పుల్లో గగాయపడ్డ వారికి గాంధీలో చికిత్స
- వారి ఆరోగ్యం నిలకడగా ఉందన్న వైద్యులు

**హైదరాబాద్,జూన్17:** సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో శుక్రవారం సిఆర్పీఎఫ్ జరిపిన కాల్పుల్లో వరంగల్ యువకుడు మృతిచెందాడు. అతడిని ఖానాపురం మండలం దబీర్‌పేటకు చెందిన రాకేశ్‌గా పోలీసులు గుర్తించారు. ఈ మేరకు పోలీసులు రైల్వే అధికారులు సమాచారమిచ్చారు. త్రివిధ దళాల్లో సైనిక - మిగతా 2లో



## పథకం ప్రకారమే సికింద్రాబాద్ అల్లర్లు

- అల్లర్లు అణచివేయడంలో పోలీసుల ప్రేక్షకపాత్ర
- మంత్రులు రెచ్చగొట్టేలా వ్యాఖ్యయతో పోస్టులు
- అభ్యంతరాలుంటే చర్చించాలే తప్ప విధ్వంసం సరికాదు
- ఇష్టమున్న వాళ్లే అగ్నిపథ్‌లో చేరొచ్చు
- చాలా దేశాల్లో అగ్నిపథ్ లాంటి పథకం ఉంది
- మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్,జూన్17:** అగ్నిపథ్ పథకం పై కుట్రలు చేస్తున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. యువతను తప్పుదోవ పట్టించేందుకు

## దేశంలో నిరుద్యోగ సంక్షోభం తీవ్రం

### ఆందోళనలపై కేటీఆర్ ట్వీట్

హైదరాబాద్,జూన్17: రక్షణశాఖ ప్రవేశపెట్టిన అగ్నిపథ్ స్కీమ్‌ను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా యువత ఆందోళన చేపడుతున్న తరుణంలో వివిధ వర్గాలుకేంద్రం తీరుపై విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ అంశంపై రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్ స్పందించారు. దేశంలో నిరుద్యోగ సంక్షోభం తీవ్ర స్థాయిలో ఉందని, అగ్నివీర్ స్కీమ్‌ను వ్యతిరేకిస్తూ జరుగుతున్న ఆందోళనలు ఆ తీవ్రతను సూచిస్తున్నాయని మంత్రి కేటీఆర్ తన ట్విట్టర్‌లో తెలిపారు. తొలుత దేశ రైతులతో కేంద్ర ప్రభుత్వం ఆడుకుందని, ఇప్పుడు దేశ జవాన్లతోనూ - మిగతా 2లో



## అగ్నిపథ్' పథకం నిరుద్యోగులకు మేలు చేసేదే

- దేశానికి సేవచేసే అవకాశం వస్తుంది
- నిరుద్యోగులు ఆందోళన చెందవద్దన్న కేంద్రమంత్రులు
- హింసాత్మక నిరసనలకు పాల్పడవద్దు
- యువతకు కేంద్రమంత్రి వైష్ణవ్ సూచన
- ఆర్మీలో చేరేందుకు సువర్ణావకాశం అన్న ఆర్మీ చీఫ్



**న్యూఢిల్లీ,జూన్17:** 'అగ్నిపథ్' పథకం నిరుద్యోగులకు మేలు చేసేదే అని కేందరమంత్రులు ప్రకటించారు. దీనితో ఎలాంటి ఆందోళనలు అసవరం లేదని కేంద్రమంత్రులు అమిత్ షా,రాజ్‌నాథ్ సింగ్‌లు పేర్కొన్నారు. ఆందోళనల పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ట్విట్టర్ వేదికగా స్పందించారు. కోవిడ్-19 మహమ్మారి కారణంగా ఆర్మీ నియామక పక్రియ గత రెండేళ్లుగా ఆగిపోయింది. అందువల్లే ప్రధాని నరేంద్ర మోడీ అగ్నిపథ్ అనే స్కీమ్ ని తీసుకువచ్చి అభ్యర్థుల వయసు పరిమితిని రెండేళ్లు పెంచారు. 2022 కి సంబంధించి - మిగతా 2లో

## ప్రజానాడి




## మరో 10వేల ఉద్యోగాల భర్తీకి
# గ్రీన్ సిగ్నల్

## అక్టోబర్ 16న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణ



**హైదరాబాద్,జూన్17:** తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే వేలాది ఉద్యోగాలు భర్తీ చేస్తోంది. వీటికి సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోంది. తాజాగా మరో శుభవార్త చెప్పింది. తెలంగాణలో మరో 10 వేల ఉద్యోగాల భర్తీకి అనుమతి ఇచ్చింది. ఇందులో గురుకులాల్లోనే మొత్తం 9,096 పోస్టులున్నాయి. మైనార్టీ గురుకుల విద్యాలయాల సంస్థలో 1,445 పోస్టులు, బీసీ గురుకులాల్లో 3,870, గిరిజన గురుకులాల్లో 1,514, ఎస్సీ గురుకులాల్లో 2,267 ఉద్యోగాల భర్తీకి సర్కారు అనుమతి ఇచ్చింది. టీఎస్పీఎస్సీ ద్వారా మరో 995 పోస్టులు భర్తీ చేసేందుకు అనుమతి లభించింది. - మిగతా 2లో

## బాసర వెళ్లకుండా
## బండి సంజయ్ అరెస్ట్

కామారెడ్డి వద్ద అడ్డుకున్న పోలీసులు

కల్వకుంట్ల రాజ్యాంగం నడుస్తోందని ఆరోపణ



2లో



## హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన, పాల్గొన్న ఆరేపల్లి మోహన్

**మానకొండూర్ జూన్ 17 (ప్రజామంటలు):** మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండలం మొలాంగూరు (గూడేటిపల్లె) గ్రామంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో చల్లగ ఉండాలని ఆ భగవంతుడుని వేడుకున్న మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే, విప్ మరియు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆరెపల్లి మోహన్. వారి వెంట మెట్ పల్లి సొసైటీ చైర్మన్ సంజీవ రెడ్డి, గ్రామ సర్పంచ్ మోరే అనూష- శ్రీనివాస్, వార్డు మెంబెర్ సింగిరెడ్డి శ్రీధర్ రెడ్డి, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కోఆర్డినటర్ జక్కని సంజయ్ కుమార్, మాజీ సర్పంచ్ దొంగల రాములు, తడ్కపెల్లి నారాయణ, జగిరి రమేష్, ఇతర ముఖ్య నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువతో ఆరెపల్లిని సన్మానించారు.



శంకరపట్నం మండలం గుడాటిపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మానకొండూర్ ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్

## క్యాన్సర్ వైద్య శిబిరాన్ని ప్రారంభించిన వోరగంటి ఆనంద్

**గజ్వేల్ జూన్ 17 (ప్రజామంటలు):** నియోజకవర్గం ఏల్లయగూడ గ్రామములో హర్వెస్ట్ మినిస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వారి సహకారంతో ఏర్పాటు చేయబడిన క్యాన్సర్ వైద్య శిబిరం అవగాహన కార్యక్రమానికి తెలంగాణ




రాష్ట్ర ఆహార భద్రత కమీషన్ సభ్యులు వోరగంటి ఆనంద్, ఎంఎల్సి యాదవ రెడ్డి ముఖ్య అతిధులుగా హాజరై వైద్య క్లినిక్ మరియు క్యాన్సర్ వైద్య బస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు శ్రీమతి ఉషా కాలెబ్, ఎంపిపి, జెప్పిటిసి, ఎఎంసి చైర్మన్, వైస్ చైర్మన్, వివిధ గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్లు, స్థానిక నాయకులు, విఎంఎస్ఎస్ స్కూల్ ఉపాధ్యాయులు, వోరగంటి యువసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల టౌన్ జూన్ 17 (ప్రజామంటలు):** రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని కాంగ్రెస్ నేత జువ్వాడి కృష్ణ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని



యూసఫ్ నగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఉపాధి కూలీలకు వరంగల్ డిక్లరేషన్ ను వివరించారు. రైతు పండించిన ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించి ముత్యంపేట ప్రాంత రైతులు పండించే చెరుకు కర్మాగారన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వెంటనే ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ముక్కెర లింబాద్రి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొంతం రాజం, పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, బ్లాక్ ప్రెసిడెంట్ పెరుమాండ్ల సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు శశిధర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు పన్నల అంజి రెడ్డి, కనకట్టు రమేష్, మోగిలి కార్తిక్, బొనగ్ల పెద్దన్న, గంగరాజం, మారుపాక సుమన్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల పట్టణం బైపాస్ రోడ్డులో పట్టణానికి చెందిన లక్ష్మి కి దళిత బందు పథకం ద్వారా మంజూరైన శ్రీ సాయి లేడీస్ ఎంపోరియం మరియు టేలరింగ్ షాప్ ను ప్రారంబించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్. పాల్గొన్న రూరల్ ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్, సమిండ్ల




శ్రీనివాస్, దావ సురేష్, దూమాల రాజ్ కుమార్, లవంగ రాజేందర్, పవన్, పాంబల రామ్ కుమార్, శ్రీనివాస్, క్యాదాసు నవీన్




# 36, 38 వార్డ్సులలో పట్టణ ప్రగతి

**- పాల్గొన్న ఎమ్మెల్యే, చైర్ పర్సన్**

**జగిత్యాల జూన్ 17 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణములో 4వ విడత పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా 36, 38 వార్డ్స్ లలో మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు పారిశుధ్యం, ప్లాస్టిక్ వాడకం పట్ల అవగాహన కల్పిస్తూ, పట్టణ అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేస్తూ, ప్రతి వార్డు మహిళల సంఘాలు స్టీల్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని కోరినారు. మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి మాట్లాడుతూ.... పట్టణాలు చాలా అభివృద్ధి చెందుతున్నవి వార్డ్ లలో పర్యటిస్తూ సమస్యలు తెలుసుకుంటూ తక్షణమే సమస్యలు పరిష్కరించాలని అధికారులని ఆదేశించడం జరిగినది. మనమంతా కలిసి మన వార్డ్ మొత్తం తిరిగి తడి, పొడి చెత్త గూర్చి వెరియేషన్స్ చేస్తే మన వార్డ్ కి అది మీరు చేసే మేలు. ప్రజల భాగస్వామ్యం తో అందరం కలిసి బాగు చేసుకోవాలి. మీరంతా చేతులు కలిపి తడి పొడి చెత్త వేరు చేసే కార్యక్రమం మొదలు పెడితే మార్పు మొదలైతుంది. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ లు దాసరి లావణ్య ప్రవీణ్, అడువాల జ్యోతి లక్ష్మణ్, డిఈ రాజేశ్వర్, కౌన్సిలర్ లు నాయకులు, వార్డ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఈ.డి. విచారణ పేరుతో రాహుల్ గాంధీ, సోనియాగాంధీలపై

# రాజకీయ కక్ష సాధింపు

**జనగామ జూన్ 17 (ప్రజామంటలు):** ఏఐసిసి, టీపీసీసీ పిలుపు మేరకు టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు జనగామ జిల్లా కేంద్రంలో జనగామ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, జనగామ మండల అధ్యక్షుడు కొన్నె మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ మీద అక్రమ కేసులు ఇడి




అధికారులతో ఉసిగొల్పుతున్న బీజేపీ ప్రభుత్వం మీద కేంద్ర ప్రభుత్వ కార్యాలయం ఎల్ఐసి ఆఫీస్ వద్ద శుక్రవారం దర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసాన్ పల్లి లింగాజి మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికె ఇందిర, ఒబిసి సెల్ జనగామ జిల్లా చైర్మన్ లోక్కుంట్ల ప్రవీణ్, జనగామ పట్టణ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, పిఎసిఎస్ డైరెక్టర్ వడ్లకొండ వంగాల మల్లారెడ్డి, ధర్నాను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్రపతి ఎన్నికల్లో ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురి చేయాలని ఉద్దేశంతోనే బీజేపీ ప్రభుత్యంలో కీళ్ళబొమ్మగా మారిన (ఈ.డి.) అధికారులు మారారని అన్నారు.

ఈ.డి. విచారణ పేరుతో ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, శ్రీమతి సోనియా గాంధీ పైన రాజకీయ కక్ష సాధింపు చర్యలతో వేధింపులకు గురిచేయడం, రోజుల తరబడి, గంటల విచారణలు చేయడాన్ని నిరసిస్తూ, ఏఐసీసీ కేంద్ర కార్యాలయం లోకి పోలీసులు చొచ్చుకొని వచ్చి కాంగ్రెస్ కార్యకర్తలను నాయకులను తీవ్రంగా కొట్టి అక్రమంగా అరెస్టులు చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అల్లం ప్రదీప్ రెడ్డి, బడికె కృష్ణ, కట్ట కృష్ణ, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎన్ఎస్యూఐ అధ్యక్షుడు జక్కుల వేణుమాధవ్, ఒబిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి కర్రె రాజశేఖర్, చౌడారం ఎంపిటిసి సలేంద్ర శ్రీనివాస్, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, నామాల రాజు, బండారు శ్రీనివాస్, వడ్లకొండ గ్రామం అధ్యక్షుడు ధర్మేందర్, పసరమడ్ల గ్రామ అధ్యక్షుడు నారాయణ జయ మల్లేశ్, కురేంల రవి, కుమార్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు యాసిన్ బత్తిని నిఖిల్, పొన్నాల యువసేన జనగామ పట్టణ అధ్యక్షుడు కందుల రాజు, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ ఫయాజ్, వడ్లకొండ గ్రామ ఎస్.సి. సెల్ అధ్యక్షుడు గుండె కృషయ్య, సోషల్ మీడియా వడ్లకొండ గ్రామ సోషల్ మీడియా కన్వీనర్ మహేష్, వికలాంగుల సంఘము నాయకులు మేకల సమ్మయ్య, పిట్టల రాజు, కొండ శ్రీనివాస్, మహేశ్వరం శ్రీనివాస్, ఎదునూరి యాదగిరి, యూత్ కాంగ్రెస్ నాయకులు సౌడ మహేష్, చింతకింది నరేష్, ఆజం, పులిగిల్లా శివ యాదవ్, బెజడి హరీష్, కసాని విజయ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## పీవీఎమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్వార్ధ సంక్షేమ సమితి 30 వ వార్షికోత్సవం

**హైదరాబాద్ జూన్ 17 (ప్రజామంటలు):** మాజీ ప్రధాని స్వర్గీయ పివి సోదరుడు మనోహర్ రావు నేత్రుత్వంలోని పి.వి.యం. ఫౌండేషన్ సర్వార్ధ సంక్షేమ సమితి హైదరాబాదు 30 వ వార్షికోత్సవ వేడుకలు జూన్ 19 ఆదివారం తెలుగు విశ్వవిద్యాలయం కళామందిరంలో నిర్వహిస్తున్నామని సీనియర్ జర్నలిస్ట్, పీవి కుటుంబ సభ్యులు పీవీ మదన్ మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా పి.వి. శతజయంతి ఉత్సవాల సందర్భంగా పుస్తకాలు వ్రాసిన రచయితలకు, కవులకు, సంకలన కర్తలకు సత్కార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వ సలహాదారు కె.వి.రమణాచారి అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ముఖ్య అతిథిగా, విశిష్ట అతిథిగా తెలుగు విశ్వ విద్యాలయ ఉప కులపతి కిషన్ రావు, ఆత్మీయ అతిథులుగా యంయల్సీ సురభి వాణిదేవి, స్వామి రామానంద తీర్థ ట్రస్ట్ అధ్యక్షుడు పి.వి. ప్రభాకర్ రావు, భగవద్గీత ఫౌండేషన్ వ్యవస్థాపకులు యల్.వి. గంగాధర్ పాల్గొంటున్నారని తెలిపారు. ఇదే కార్యక్రమంలో విశిష్టమైన సేవలందించిన ప్రముఖ ఆద్యాత్మిక వేత్త యలబారు లోకనాథ శర్మ, సంఘ సంస్కర్త, పూర్వ పోలీసు ఉన్నతాధికారి లక్ష్మీనారాయణ, సుప్రీంకోర్టు ప్రముఖ న్యాయవాది డా. జి.వి. రావులకు సన్మానాలు పొందనున్నారని తెలిపారు.

సన్మానిత రచయితల వివరాలు భారతజ్యోతి కావ్యం మొవ్వ వృషాద్రిపతి, పి.వి. నరసింహారావు డా. సంగనభట్ల నర్సయ్య, విజడమ్ ఆఫ్ పి.వి. వెలిచాల కొండలరావు, అంతర్గీతం (గేయరచన) ఎంఎస్ రవూఫ్ వచన రచనలు పరిశీలన డా. బి.వి.యన్. స్వామి, తెలుగుతేజం పి.వి. నరసింహారావు పద్యరచన పూసాల రజనీ గంగాధర్, భారత దీవి మన పి.వి.(శతక రచన) మాడుగుల మురళీధర్ శర్మ, వేయిపడగల మేధావి వెల్జాల చంద్రశేఖర్ జర్నలిస్టు, అక్షరఝరి-అక్షర సిరి కె.వి.సంతోష్ బాబు, పి.వి. మన దీవి చీకోలు సుందరయ్య, జాతి రత్నం - పి.వి.చెన్నకేశవ రెడ్డి, పి.వి.నరసింహారావు ఎ రియల్ కర్మ యోగి డా. పాలకుర్తి దినకర్, సంస్కరణాభిలాషి పి.వి. నరసింహారావు డా.వొజ్జాల శరత్ బాబు, సంస్కరణల రూపశిల్పి పి.వి. నరసింహారావు బెల్లి రాజయ్య, తెలుగు తేజం లయన్ యం. మనోహర్ రావు కాగా గత ముప్పై సంవత్సరాల కాలంగా అనేక ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ప్రముఖులకు పురస్కారాలు అందచేసినట్లు సర్వార్థ సంక్షేమ సమితి చేర్మన్ మనోహర్ రావు తెలిపారు. వారిలో పూర్వ ప్రధాన మంత్రులు పి.వి. నరసింహారావు, డా. మన్మోహన్ సింగ్, డా. అబ్దుల్ కలాంతో పాటు అనేక మంది వున్నారని తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న గోవులను రక్షించిన బీజేపీ శ్రేణులు

**కరీంనగర్ జూన్ 17 (ప్రజామంటలు):** కరీంనగర్ లోని బైపాస్ రోడ్ లో మూడు డీసీఎం వ్యాన్లో అక్రమంగా తరలిస్తున్న గోవులను బీజేపీ శ్రేణులు అడ్డుకొని రక్షించారు. బైపాస్ రోడ్ మీదుగా అక్రమంగా గోవులను తరలిస్తున్నారనే సమాచారం మేరకు బిజెపి కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబ్బాల శ్రీనివాస్, బిజెపి నాయకులు తోట సాగర్, హౌసింగ్ బోర్డ్ కాలనీ బీజేపీ శ్రేణులు గోవుల అక్రమ రవాణాను అడ్డుకున్నారు. మూడు వాహనాల్లో అక్రమంగా తరలిస్తున్న గోవులను రక్షించి సురక్షితంగా స్థానికంగా బైపాస్ రోడ్ లో గల గోశాలకు అప్పగించారు. ఈ సందర్భంగా బిజెపి అసెంబ్లీ



కన్వీనర్ దుబ్బాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరోగ్యకరంగా ఉన్న గోవులను అక్రమంగా తరలించడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఓ వర్గం మేలుకోసం గోసంరక్షణ విషయంలో చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో నే ఇలాంటి సంఘటనలు నిరంతరం జరుగుతున్నాయని ఆయన మండిపడ్డారు. గో సంరక్షణకు చట్టాలు చేస్తే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి గోసంరక్షణ పైన చిత్తశుద్ధి ఉంటే వెంటనే గో అక్రమ దారులపై ఉక్కుపాదం మోపాలని, నిందితులపై కఠిన చర్యలు చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ వైస్ ప్రెసిడెంట్ తోట సాగర్, శివ,సాయి, మహేష్, హరీష్, హౌసింగ్ బోర్డ్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రైతులకు నీళ్ళు ఇస్తుంటే నిప్పులు కక్కుతున్న ప్రతిపక్షాలు

**రైతు దీక్షలో జడ్పీ చైర్మన్ డా. సుధీర్ కుమార్**

**భీమదేవరపల్లి జూన్ (ప్రజామంటలు):** గోదావరి జలాలు ఊరూరా అందాలని, గౌరవెల్లి ప్రాజెక్టుని వెంటనే ప్రారంభించాలని హనుమకొండ జడ్పీ చైర్మన్ డా. మారపల్లి సుధీర్ కుమార్ అన్నారు. శుక్రవారం ములుకనూర్ లోని అమరవీరుల స్థూపం వద్ద జరిగిన రైతు దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజక వర్గంలోని అన్ని గ్రామాలను గోదావరి జలాలతో సస్య శ్యామలం చేయాలనుకుంటే ప్రతిపక్షాలు పాములాగా విషం చిమ్ముతూ రైతులను పరేషాన్ చేస్తూ పబ్బం గడుపుతున్నాయని ఏద్దేవా చేశారు. రైతులపై చిత్తశుద్ధి ఉంటే ప్రతిపక్షాలు ప్రగతికోసం పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనితా రమేష్ యాదవ్, తెరాస మండల అధ్యక్షుడు మార్పాటి మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ సంగ సంపత్, వైస్ ఎంపీపీ మాడుగుల ఏట్రా, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మండల సురేందర్, ములుకనూర్ పట్టణ అధ్యక్షులు శనిగరం సదానందం, సీనియర్ నాయకులు శరీఫోద్దిన్, లాజరస్, ఎంపీటీసీ అప్పని పద్మ, రజనాచారి, తిరుపతిరావు, అశోక్, వినయ్, సంపత్, సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిపథ్ పథకాన్ని వెనక్కు తీసుకోవాలి

**కేంద్ర ప్రభుత్వ దిష్టబొమ్మ దహనం**

**జనగామ జూన్ 16 (ప్రజామంటలు):** భారత విద్యార్థి ఫెడరేషన్, డివైఎఫ్ఐ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జనగామ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అగ్నిపథ్ పథకాన్ని వెనక్కు




తీసుకోవాలని, సికింద్రాబాద్ లో ఆందోళన చేస్తున్న వారిపై కాల్పులను విరమించాలనీ కేంద్ర ప్రభుత్వం దిష్టబొమ్మ దహనం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ కార్యదర్శులు ధర్మభిక్షం, దుసారి నాగరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు విప్లవ రెడ్డి, విష్ణు, భువన, సోమేష్, గణేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్లోని తెలంగాణ చౌక్లో తొలగించిన జాతీయ జెండాను వెంటనే ఏర్పాటు చేయాలని, కోరుతూ బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన, పాల్గొన్న బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వాసుదేవ రెడ్డి

## ఇండ్లలో పని చేసే మహిళలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలి

**జనగామ జూన్ 17 (ప్రజామంటలు):** ఇండ్లలో పనిచేసే మహిళలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని డిమాండ్ చేస్తూ స్నేహ ఇంటి పనివారల సంక్షేమ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కార్మిక శాఖ విభాగం జిల్లా అధికారి కుమారస్వామి కి వివిధ



డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పందిళ్ళ కళ్యాణి, బూడిద అంజమ్మ, సిహెచ్ శ్రీలత, ఎం. జయ, గాదెపాక అనిత పాల్గొన్నారు.

## పల్లెప్రగతిలో అభివృద్ధి పనులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

**భీమదేవరపల్లి జూన్ 17 (ప్రజామంటలు):** మండల పరిధిలోని రత్నగిరి, గాంధీనగర్ గ్రామాల్లో తెలంగాణ క్రీడా ప్రాంగణం, పల్లెపకృతి వనం, నర్సరీ పనులను అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రత్నగిరిలో క్రీడా ప్రాంగణం, పల్లె పకృతి వనం పనులు మరియు గాంధీనగర్ లో నర్సరీ, పల్లె పకృతి వనం పనులను పరిశీలించారు. పెండింగ్ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నర్సరీల్లో పెంచుతున్న మొక్కలను రైతులకు, గ్రామస్థులకు





పంపిణీ చేయాలన్నారు. అడిషనల్ కలెక్టర్ వెంట ఎంపీడీఓ లంకపల్లి భాస్కర్, ఎంపీఒ నాగరాజు, సర్పంచులు సురేష్, తులశమ్మ, శ్రీధర్ రావు, పంచాయితీ సెక్రటరీలు సరిత, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర నిర్ణయాలపై నిరుద్యోగుల అగ్నిపథం !

ప్రధాని మోడీ ఎనిమిదేళ్లుగా దేశంకోసం తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజలకు ఊరట కలిగించేలా లేవు. అలాగే నిరుద్యోగ సమస్యను పరిష్కరించే ప్రయత్నాలు ఏనాడు చేయలేదు. అంతేగాకుండా ప్రభుత్వరంగ సంస్థలను అనుయాయులకు తెగనమ్మడంతో ఉన్న ఉపాధి ఉద్యోగావకాశాలు పోయాయి. అయినా కళ్లు తెరవని మోడీ తను అనుకున్న రీతిలోనే ముందుకు సాగుతున్నారు. దేశ ప్రయోజనాలు, ప్రజల ప్రయోజనా లపై ఏనాడూ చర్చించకుండా ఎనిమిదేళ్ల పాలనపై ప్రకటనలతో సొంత డబ్బా కొట్టుకుంటున్నారు. జిఎస్టీతో భారీగా వసూళ్లు దండుకుంటున్నారు. గ్యాస్, పెట్రో ధరలతో దోచుకుంటున్నాయి. అయినా నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగాల కల్పనలో శ్రద్ద చూపడం లేదు. అంతేగాకుండా వివాదాస్పద నిర్ణయాలతో ప్రజల్లో లేని ఆందోళన కలిగిస్తున్నారు. సైనిక నియామకాల కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అగ్నిపథ్ పథకంపై దేశవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. నాలుగేళ్ల తర్వాత 75 శాతం మందిని నిరుద్యోగులుగా మార్చే ఈ పథకం వద్దని, పాత పద్ధతిలోనే నియామక పక్రియ చేపట్టాలని డిమాండ్ చేస్తూ పలు రాష్ట్రాల్లో ఆందోళనలు జరుగుతున్నా..నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నారు. ఇప్పటికే బిహార్, యూపీలలో పలుచోట్ల ఆందోళనకారులు రైళ్లకు నిప్పుపెట్టారు. తాజాగా సికింద్రాబాద్‌కు కూడా ఆ సెగ పాకింది. కేంద్రం తీసుకుని వచ్చిన అగ్నిపథ్ విధానాన్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా పలురాష్ట్రాల్లో నిరుద్యోగ యువత ఆందోళనలు కొనసాగిస్తున్న తీరు ప్రజల్లో ఉన్న అభద్రతను గుర్తు చేస్తోంది. బిహార్, యూపీల్లో.. ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. కర్రలతో రైల్వేస్టేషన్లలోకి ప్రవేశించిన ఆందోళనకారులు.. రైల్వే ఆస్తులను ధ్వంసం చేశారు. బిహార్‌లోని లఖీసరాయ్ రైల్వే స్టేషన్‌లో ఓ రైలుకు కొంతమంది దుండగులు నిప్పుపెట్టారు. ఈ ఘటనలో ఐదు కంపార్ట్‌మెంట్లు కాలిపోయాయి. ఆందోళనకారులు నిప్పుపెట్టడంతో రైళ్లోని ప్రయాణికులు భయాందోళనలకు గురైనట్లు పోలీసులు తెలిపారు. వీడియో తీయకుండా ఆందోళనకారులు.. తమ ఫోన్లను లాక్కున్నట్లు స్థానిక పోలీసు సిబ్బంది వెల్లడించారు. బెగూసరాయ్, బెట్టియా ప్రాంతాల్లోనూ ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. కర్రలతో రైల్వేస్టేషన్‌లలోకి ప్రవేశించిన ఆందోళనకారులు.. రైల్వే ఆస్తులను ధ్వంసం చేశారు. ఆందోళనలతో బిహార్‌లో రైళ్లు, బస్సుల రాకపోకలకు అంతరాయం తలెత్తింది. రైల్వే ఆస్తులను ధ్వంసం జరుగుతోంది. కేంద్రం ప్రకటించిన అగ్నిపథ్ పథకం ద్వారా.. 17.5 నుంచి 21 ఏళ్ల మధ్య ఉన్న యువకులు త్రివిధ దళాలలో చేరవచ్చు. ఈ ఏడాదికి మాత్రం గరిష్ఠ వయోపరిమితిని 23 ఏళ్లకు పెంచారు. నాలుగేళ్ల పాటు సేవలు అందించాక వీరిలో 25 శాతం మందికి మాత్రమే సైన్యంలో కొనసాగే అవకాశం ఉంటుంది. ఈ పథకం కింద సైన్యంలో చేరిన వారిని 'అగ్నివీరులు'గా పిలుస్తారు. ఈ ఏడాది మొత్తం 46,000 మంది సైనికులను నియమించనున్నట్లు రక్షణ శాఖ ఇటీవలే ప్రకటించింది. ఈ క్రమంలో సైనిక ఉద్యోగార్థులతో పాటు విపక్షాలు ఆందోళన వ్యక్తం చేశాయి. అగ్నిపథ్ పేరిట నిరుద్యోగులకు అగ్నిపరీక్ష పెట్టొద్దని కేంద్రంపై విమర్శలు గుప్పించారు. అగ్నిపథ్‌తో తమ జీవితాలతో ఆడుకోవద్దంటూ ఆర్మీ అభ్యర్థులు సికింద్రాబాద్ స్టేషన్‌లో బీభత్సం సృష్టించారు. ఒక్కసారిగా విరుచుకుపడిన విద్యార్థులతో రైల్వే స్టేషన్ ప్రాంగణం, ప్లాట్‌ఫారమ్స్‌ల దగ్గర యుద్ధవాతావరణం నెలకొంది. అరంగట పాటు కొనసాగిన ఆందోళనతో రైలు బోగీలు మంటల్లో మాడిమసయ్యాయి. ఓవైపు రెండుకోట్ల ఉద్యోగాలంటూ ప్రకటించిన మోడీ దానిని మరచిపోచారు.

తాజాగా అగ్నపథ్‌తో అగ్గి రాజేశారు. ఈ క్రమంలో ఖాళీల భర్తీకి కంటితుడుపుగా రాబోయే పదెనిమిదిమాసాల్లో 10 లక్షల ఉద్యోగాలు భర్తీచేయబోతున్నట్టు ప్రధానమంత్రి



కార్యాలయం ఇటీవల ట్వీట్ చేసింది. అన్ని ప్రభుత్వ శాఖల్లో మానవవనరుల స్థితిగతులను సమీక్షించిన తరువాత, యుద్ధప్రాతిపదికన ఏడాదిన్నరలోగా పదిలక్షల ఉద్యోగాలు నింపేయాలని నరేంద్రమోదీ ఆదేశించారన్నది ఆ ట్వీట్ సారాంశం. ప్రభుత్వరంగంలో ఉన్న వివిధ ఖాళీల గురించి మోదీని విపక్షాలు అడపాదడపా ప్రశ్నిస్తున్నా పెద్దగా స్పందిలేదు.
నిరుద్యోగ సమస్యపై ఎక్కడా చర్చించలేదు. ఇదే సమయంలో దేశ రక్షణ రంగంలోకి స్వల్పకాలిక కాంట్రాక్టు సైనికులను తీసుకువచ్చే అగ్నిపథాన్ని ఆవిష్క రించడంతో అగ్నివీరులుగా మారవలసిన యువత రైళ్ళనూ బస్సులనూ తగుల బెడుతు న్నందున కాబోలు, మోదీ మిలియన్ ఉద్యోగాల ప్రకటన చేసి ఉంటారు. అయితే ఇదేదీ యువతలో భరోసా నింపేలా కనిపిం చడం లేదు. జాబ్ కాలెండర్ ప్రకటించాలని, ఎన్నికలతో, రాజకీయాలతో సంబంధం లేకుండా అది ఏటా విధిగా అమలవుతూ ఖాళీ అయిన ఉద్యోగాలను భర్తీచేస్తూ పోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. మోదీ ఉద్యోగ భర్తీకి సంకల్పించినందుకు నిజానికయితే యువత ఆనందం వ్యక్తం చేయాలి. కానీ ఎనిమిదేళ్లుగా లేని ప్రకటన ఇప్పుడే రావడంతో కాలమంతా గగడిచిపోయింది. అందుకే నిరుద్యో సమస్యపై విపక్షాలు అదే పనిగా విమర్శలు చేస్తున్నాయి. ఎనిమిదేళ్ళక్రితం ఆయన ఎన్నికల ప్రచారంలో ఏటా రెండుకోట్ల ఉద్యోగాలు నింపుతానని ప్రకటించిన విషయాన్ని గుర్తుచేస్తున్నాయి. ఇప్పుడు 10లక్షల ఉద్యోగాలను ఏడాదిన్నరలో నింపబోతున్నామని అంటున్నారు. ఈ ఉద్యోగాల్లో 90శాతం ఖాళీ అయిన కుర్చీలను భర్తీచేసేవే తప్ప, కొత్తగా ఉపాధినిచ్చేవి కావు. దేశాన్ని కాపాడవలసిన సైనికుడిని కూడా నాలుగేళ్ళు ఉద్యోగంలో ఉంచి, ఆ తరువాత ఓ నాలుగురాళ్ళు చేతికిచ్చి పంపించేస్తానని చెబుతున్న ప్పుడు ఈ ప్రభుత్వం స్వల్పకాలిక ఉపాధితో మభ్య పెడుతుందన్నది యువత గమనించి ఆందోళలకు పూనుకుం టోంది. ఇంకా యువతను, దేశప్రజలను మభ్యపెట్టడం కుదరదని బిజెపి శ్రేణులు గుర్తిస్తే మంచిది.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్.

# చిట్టి... ఓమంచి కాకి!

ఒక చిన్నఅడవిలో చిట్టి అనే కాకి ఉండేది. ఒకరోజు దానికి అడవి బాట పక్కన పిచ్చిమొక్కలమధ్య బంగారుహారం కనిపించింది.ముక్కుతో పట్టుకుని ఎగిరి చెట్టుమీద కూర్చుంది. 'హారం తళతళ మెరిసిపోతూ ఎంత బాగుందో!' అనుకుంది .అక్కడే ఉన్న మరో కాకి సాయంతో మెడలో వేసుకుంది.
"హారం మెడలో ఉంటే నువ్వు చాలా అందంగా ఉన్నావు. పెళ్ళికూతురులా ఉన్నావు"అంది ఓకాకి.
హారంతో ఉన్న చిట్టిని అన్నికాకులకూ చూపాలని ఒక కాకి "కావ్%ా%కావ్" మని అరవసాగింది.కాకులన్నీ వచ్చి చుట్టూచేరి చిట్టీ హారంలో మెరిసిపోతోందని ప్రశంసించాయి.
"మీరన్నది నిజమే కావచ్చు. కానీ ఈహారం నాది కాదు కదా! పోగొట్టుకున్నవాళ్లు ఎంత బాధపడుతుంటారో?వారికి తిరిగి ఇవ్వాలి. కానీ ఈహారం ఎవరిదో ఎలా తెలుస్తుంది?" అంది చిట్టి. "పక్కపల్లెలో వాళ్లు పనులమీద పట్నానికి ఈదారివెంట నడిచి వెళ్తుంటారు కదా! వారిలో ఎవరో పోగొట్టుకుని ఉంటారు. ఈబాటవెంట ఎవరైనా వెదుకుతున్నారేమో చూద్దాం"అంది మరోకాకి.
వెంటనే కాకులు ఎగురుతూదారి పొడవునా చూశాయి.ఎవరూ కనిపించలేదు.
"ఎవరో హారాన్ని పోగొట్టుకున్నారు. ఎవరి కాలో తగిలి హారం రహదారిపక్కన మొక్కలమధ్య పడిఉంటుంది. పోగొట్టుకున్న మనిషి దారిపై వెదికి, కనిపించక వెళ్లిపోయి ఉంటాడు" అంది మరోకాకి.
" ఈహారాన్ని పోగొట్టుకున్న వారికివ్వడం ఎలా?"దిగులుగా అంది చిట్టి.
"నువ్వు ఇక్కడే ఉండు. అందరం పల్లెకెళ్లి ప్రతి ఇంటిదగ్గరా తిరిగి ఎవరు హారం గురించి మాట్లాడుకుంటూ దిగులుగా ఉన్నారో గమనించి వస్తాము" అంది పెద్దకాకి .
"ఆలోచన భలేగా ఉంది" అనుకుంటూ కాకులన్నీ పల్లెకు బయలుదేరాయి. కొద్దిసేపటి తర్వాత ఒకకాకి పరుగున వచ్చి చిట్టితో "ఒకఇంటిలో నందయ్య అనే అతను భార్యతో "హారం ఎక్కడ పడిపోయిందో అడవిదారిలో వెదికాను. ఎక్కడా కనిపించలేదు.' అంటూ ఉంటే నేను విన్నాను.హారం పోగొట్టుకున్నది అతడే" అని చెప్పింది.
వెంటనే చిట్టి ఆకాకివెంట నందయ్య ఇంటికి వెళ్లింది.హారాన్ని నందయ్య కిచ్చింది. నందయ్య ఆనందంగా భార్యతో "దొరికిన సొమ్ము నిలువదంటారు. కానీ హారం మనది కాకున్నా,నాకుదొరికినదైనా కాకిపుణ్యమా అని తిరిగి వచ్చింది చూడు." అన్నాడు. మరోకాకి



చిట్టి అక్కడ ఉందని తెలుసుకుని వచ్చింది."ఒక ఇంటిలో మల్లన్న అనే అతను భార్యతో 'మనఖర్మ పిల్ల మెడలోని హారం ఎక్కడ పడిపోయిందో! ఎంతవెదికినా కనిపించలేదు'అంటూ ఉంటే నేను విన్నాను .వాళ్లపాప పుట్టినరోజని మల్లన్న పాపమెడలో హారం వేశాడు.అది కనిపించడంలేదట" అంది.
చిట్టీకి ఏంజరిగి ఉంటుందో అర్థమయింది.
మల్లన్న కూతురు మెడలోని హారంపాప ఆడుకుంటూ ఉంటే ఎక్కడో పడిపోయింది. అది నందయ్యకు దొరికింది. హారాన్ని వెంటనే అమ్మడానికి పట్నానికి తీసుకెడుతూ అడవిదారిలో పోగొట్టుకున్నాడు. అది తనకు దొరికిందని చిట్టీకి అర్థమయింది.
నందయ్య భార్య నందయ్యతో" నీస్నేహితుడు మల్లన్న తన కూతురు హారం ఎక్కడో పడిపోయిందని, ఎవరికైనా దొరికిందా? అని ఊరందరినీ అడిగాడు. అది నీకు దొరికిందని చెప్పకుండా వెంటనే అమ్ముకునే ప్రయత్నం చేశావు. దొరికిన సొత్తు పోతేనే ఎంతో బాధపడిపోయావు. అడవి దారి వెంట వెదికావు. కష్టపడి సంపాదించుకున్న హారం కనిపించకుంటే మల్లన్న ఎంత బాధపడతాడో అని నీవు ఏమాత్రం ఆలోచించలేదు. కాకికి హారం దొరికితే ఎవరు పోగొట్టుకున్నారో తెలుసుకుని తీసుకొచ్చి నీకుఇచ్చింది. ఆకాకికున్న గుణం నీకులేదు." అంది.
కాకికి ఉన్న నిజాయితీ తనకు లేకపోయినందుకు నందయ్య సిగ్గుపడ్డాడు.
వెంటనే నందయ్య హారాన్ని కాకికి ఇచ్చి నాలుగుఇళ్ళ ఆవలఉన్న మల్లన్నకు ఇవ్వమన్నాడు.ఈవిషయాలు ఏవీ మల్లన్నకు చెప్పవద్దని ప్రాధేయపడ్డాడు.
కాకి సంతోషంగా హారంతో మల్లన్న ఇంటివైపు ఎగురుతూ పోయింది.

# తెలుగు భాషకు "వేదం" ఎనలేని సేవ

## జూన్ 18...వేదం వెంకట రాయ శాస్త్రి వర్ధంతి

పందొమ్మిదవ శతాబ్ది ఉత్తరార్ధమున భారత దేశమంతటా అన్ని భాషలలో నూతన వికాసానికి తెర లేచింది. పాశ్చాత్య నాగరికత, అంగ్ల విద్య ప్రభావాలు ప్రజల వేష భాషలపై అనూహ్య ప్రభావాలు చూపా యి. ఇందుకు తెలుగు భాష, ప్రజలకు మినహాయింపు ఏమీ లేకుండే. ఆ సంధి కాలంలో వేంకటరాయ శాస్త్రి ఆగమనము ఆంధ్ర వాఙ్మయమున క్రొత్త యుగానికి సూచిక అయింది.
వేదం వెంకట రాయ శాస్త్రి అంటే ఒక ప్రాచీన పండితుడిని తప్ప, అయన గొప్పతనం గురించి, ఆయన తెలుగు భాషకు చేసిన అమూల్య, అపూర్వ సేవల గురించి, అయన చూపిన నూతన మార్గాల గురించి నేటి తరంలో చాలా మందికి తెలియదు. కనీసం శాస్త్రి ఏమి రచనలు చేశారో కూడా నేటి సాహిత్యాభిమానులకు తెలియదు. గద్య పద్య నాటక విమర్శకాది విషయములలో శాస్త్రి చూపిన మార్గములు అనేకాలు. నాటి కాలంలో శాస్త్రి గ్రంథములు విమర్శకు గురి అయినట్లు ఆధునికులలో ఎవ్వరి గ్రంథాలు కాలేదన్నది వాస్తవం.
సుప్రసిద్ధ పండితుడు, కవి, విమర్శకుడు, నాటకకర్త అయిన వేదం వేంకటరాయ శాస్త్రి, వేంకట రమణశాస్త్రి, లక్ష్మమ్మ దంపతులకు డిసెంబర్ 21, 1853న చెన్నైలో జన్మించారు. 1886లో మద్రాసు క్రైస్తవ కళాశాలలో సంస్కృత పండిత పదవిని 25 సంవత్సరాలు సమర్థ వంతంగా నిర్వహించారు. 1887లో బి.ఎ. పరీక్షలలో ఆంగ్లం, సంస్కృతం లలో ప్రథమ స్థానంలో ఉత్తీర్ణుడయ్యారు.

పరవస్తు చిన్నయసూరికి సహపాఠు లైన, సంస్కృతాంధ్రములలో గొప్ప పండితులు అయిన తండ్రి వేంకటరమణ శాస్త్రి ప్రభావం వేంకట రాయ శాస్త్రి పై పడింది. దాని ప్రభావం వ్యవహార భాషా సాంప్రదాయం అనుసరణకు ప్రేరణ అయింది. 1899లో తెలుగు భాషాభిమాని నాటక సమాజాన్ని స్థాపించారు. ఈ సంస్థలో వెంకటరాయ శాస్త్రి వ్రాసిన నాటకాలని ప్రదర్శించే వారు. ఆయన మూల నాటకాలలో 1897లో వ్రాసిన ప్రతాపరుద్రీయ నాటకం, 1901లో వ్రాసిన ఉషా నాటకం ప్రముఖమైనవి. అనేక సంస్కృత నాటకాలను తెనుగించారు.1916లో సూర్యారాయాంధ్ర నిఘంటువుకు ప్రధాన సంపాదకుడుగా కొంతకాలం పనిచేశారు. అముక్త మాల్యద, శృంగార నైషధ తదితర వ్యాఖ్యలు శాస్త్రి పాండిత్యానికి నిలువుటద్దాలు. ఆముక్త మాల్యద వ్యాఖ్య శతాధిక వసంతాలను



చూసింది. 24-6-1920 నాడు ప్రారంభించి 20-10-1920 నాటికి పూర్తి చేసినట్లు ఆయనే తన జీవిత చరిత్రలో సుస్పష్టంగా చెప్పు కున్నారు.

ఆముక్తమాల్యద – సంజీవినీ వ్యాఖ్య, భోజ చరిత్రము, శ్రీకృష్ణ దేవరాయ, విజయము–నాటకము, కథా సరిత్సాగరము పలు భాగాలు, దశకుమార చరితం, శతక వాఙ్మయ చరిత్ర – ప్రథమ సంపుటం, చరిత్ర రచన – ప్రథమ భాగం, తెనుగు లఘు వ్యాకరణమువ్యామోహము తదితరాలు అయన ప్రముఖ రచనలు. నాగానందం, బొబ్బిలి యుద్ధం, ఉత్తరరామ చరిత, ఆంధ్ర విక్రమోర్వశీయ, ప్రతాపరుద్రీయ, ఉషా నాటకము ప్రియదర్శికాది నాటకములు, అమర కావ్యం, ఆంధ్ర హితోపదేశము – చంపువు, శ్రీ శారదా కాంచిక, ఆంధ్ర బిల్హణియము, విక్రమార్క చరిత్రము, కావ్యాలంకార చూడామణి, మేఘ సందేశం వ్యాఖ్యానం, ఉదయన చరిత్రము, భరతాభారత రూపక మర్యాదలు, తిక్కన సోమయాజి విజయము, ఆంధ్రవ్యాకరణ సర్వస్వ తత్త్వము, ఆంధ్ర భాషా సర్వస్వ నియమ కతిపయములు, ఆంధ్ర సాహిత్య దర్పణము, విమర్శ వినోదము, ఆంధ్ర ప్రసన్నరాఘవ విమర్శనము, తానాషా అక్కన్న మాదన్నలు, ఆంధ్ర రత్నావళీ నాటిక, సారంగధర చరిత్రము, పుష్పబాణ విలాసం, రసమంజరీ, కుమార సంభవము వ్యాఖ్య, ఉదయన చరిత్రము, పంచ తంత్రం, ఆంధ్ర దశకుమార చరిత్రము తదితర రచనలు గావించారు.
1920లో ఆంధ్ర మహా సభ చేత 'మహోపాధ్యాయ' బిరుదు పొందారు. 1922లో ద్వారక పీఠ శంకరభగవత్పాదులచేత 'సర్వ తంత్ర స్వతంత్ర', 'మహా మహోపాధ్యాయ', 'విద్యా దాన వ్రత మహోదధి' అనే సత్కారాలు పొందారు.1927లో ఆంధ్ర విశ్వకళా పరిషత్తు చేత 'కళా ప్రపూర్ణ' గౌరవంతో సన్మానించ బడ్డారు. 1958లో కుమార సంభవ ప్రబంధకర్త నన్నెచోడుని కవిత్వంపై వీరు రాసిన 'నన్నెచోడుని కవిత్వము' అనే విమర్శనా గ్రంథానికి 'ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమి' బహుమతి లభించింది. వెంకటరాయ శాస్త్రి 1929, జూన్ 18న మద్రాసులో మరణించారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# ఏటా లక్షలాదిమందికి ఉపాధికోత

## ఉద్యోగాలు దొరక్క అనేకుల్లో ఆందోళన

## కరోనాతో దెబ్బతిన్న ఉద్యోగ,ఉపాధిరంగాలు

న్యూఢిల్లీ,జూన్17: దేశంలో నిరుద్యోగిత ఏడుశాతానికి దగ్గరగా ఉంటూ, లక్షలాదిమంది మహిళలు ఉపాధికి దూరమైపోతున్న స్థితి నేడు దేశంలో ఉంది. గత ఏడాదితో పోల్చితే నిరుద్యోగం రెట్టింపయింది. కరోనాతో ఉపాధి, ఉద్యోగ రంగాలు దెబ్బతిన్నాయి.



కార్పోరేట్ల ఆదాయం మాత్రం రెట్టింపయ్యింది. రోడ్డున పడ్డ వారి కోసం ఆలోచన చేయడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యాయి. ఏటా కోటిన్నరమంది శ్రమచేయగల వయసులోకి అడుగిడుతుంటే, యాభైలక్షల మంది శ్రామికులుగా మారుతు న్నారు. ఆర్థికవ్యవస్థ మొత్తంగా కార్పొరేట్లకు అనుకూలంగా మారిపోవడంతో, చట్టాలు వారి చుట్టాలుగా తయారవుతూండటంతో శ్రమకు తగిన ఫలితం దక్కని ఉద్యోగాలే ఇప్పుడు ఎక్కువైనాయి. కార్పొరేట్ల నుంచి స్టార్టప్పుల వరకూ ఒకచేత్తో ఇచ్చినట్టే ఇచ్చి, స్వల్పకాలంలోనే మరోచేత్తో లాక్కుంటున్నాయి. పెద్దనోట్ల రద్దు నిర్ణయం పేదల ఉపాధిని పెద్దగా దెబ్బతీసింది. నగదులావాదేవీలను తగ్గించడం, నల్ల డబ్బును, ఉగ్ర డబ్బును నిరోధించడం వంటి మాటలు చెప్పి తీసుకున్న ఈ నిర్ణయం అంతిమంగా ఏ ఫలితమూ ఇవ్వలేదని అనతికాలంలోనే తేలిపోయింది. కనీసం 20లక్షల మంది ఉపాధికోల్పోయారని, అసంఘటిత రంగం చావుదెబ్బతిన్నదని ఆర్థిక నిపుణులు తేల్చేశారు. ఆ తరువాత కోట్ల ఉద్యోగాల లెక్కలు పక్కకు పోయి, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల ఐదేళ్ళలో 60లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామని ప్రకటించారు. ఎంతో ఘనంగా చెప్పుకొనే స్టార్టప్పుల్లో హైర్ తక్కువ ÷ర్ ఎక్కువ. కరోనా మిగల్చిన విషాదాలు, విధ్వంసాలతో పాటు మనం చేజేతులా చేసిన పాపాలను సరిదిద్దుకోవాలంటే, ఉద్యోగ ఉపాధి కల్పనలు వాస్తవాల ప్రాతిపదికన జరగాలి. ఒకపక్కన యుద్ధం, మరోపక్కన మహమ్మారి, అధిక ద్రవ్యోల్బణం, పెరుగుతున్న ధరలు సామాన్యుడిని కుదిపేస్తున్నాయి. రిజర్వుబ్యాంకు క్షేత్రస్థాయి పరిస్థితుల ఆధారంగా, నిపుణుల సూచనలతో, ఎన్నికల ప్రయోజనాలతో నిమిత్తం లేకుండా ప్రణాళికా బద్ధంగా ఉద్యోగ ఉపాధి కల్పన జరిగిపోవాలి. కానీ మోడీ అధికారంలోకి వచ్చాక అలా జరగడం లేదు. ప్రచారార్భాటాలే తప్ప ఎక్కడా ప్రయోజనాలు కానరావడం లేదు. దేశంలో పరిస్థితులను చర్చించేందుకు మోడీ ఎప్పుడూ సిద్దంగా లేరు. పార్లమెంటులో సైతం ప్రజల సమస్యలు కావచ్చు, సాగు చట్టాలు కావచ్చు చర్చించడానికి సిద్దంగా లేరని తేలింది. మోడీ తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాలకు ప్రజలు మూల్యం చెల్లించుకుంటున్నారు.

# ప్రకృతి వ్యవసాయానికి రైతులు దగ్గర కావాలి

## ఉపాధిహామీని వ్యవసాయానికి జోడించాలి

## మాజీ జెడి లక్ష్మానారాయణ సూచన

కాకినాడ,జూన్17 : ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని సీబీఐ మాజీ జేడీ వీవీ లక్ష్మీనారాయణ కోరారు. దీంతో గ్రామాల్లో ఉపాధి కూలీలకు నిరంతరాయంగా పనులు దక్కుతాయన్నారు. అలాగే వ్యయసాయ పనులు కూడా చురుకుగా సాగుతాయన్నారు. ఉత్తుత్తి పనులకు ఇక చెక్ పడగలదన్నారు. వ్యవసాయ రంగంలో కూలీలు దొరక్క రైతులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. ఉపాధి హామీ పథకం కూలీలను వ్యవసాయ రంగం వైపు మళ్లిస్తే ఎంతో ప్రయోజనం ఉంటుందన్నారు. 25శాతం చెల్లింపులు, ప్రభుత్వం 75శాతం చెల్లింపులు జరిపేలా ఒక విధానాన్ని తీసుకువస్తే వ్యవసాయం ఎంతో లాభదాయకం అవుతుందన్నారు. కౌలురైతులకు ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలు అందించాలన్నారు. రైతులు వ్యాపారులుగా ఆలోచించాలన్నారు. ఇందుకు గ్రామాల్లో వ్యవసాయ ఉత్పత్తుల రూపాంతరానికి చిన్నచిన్న యూనిట్ల ఏర్పాటుకు రైతులు కృషి చేయాలన్నారు. ఇజ్రాయిల్, వియత్నం వంటి దేశాల్లో పద్ధతులు ఇక్కడ రైతులు అవలంభించాలన్నారు. ప్రకృతి వ్యవసాయమే లాభదాయకంరైతులకు ప్రకృతి వ్యవసాయమే లాభదాయకమని ఆ దిశగా రైతులు చర్యలు చేపట్టాలన్నారు. గోవుల మూత్రంతో జీవామృతం తయారు చేసుకుని పంటలు పండించుకోవాలన్నారు. గతేడాది ధర్మవరం లో తాము చేపట్టిన 12ఎకరాల పొలంలో ప్రకృతి సేద్యం ద్వారా 12 టన్నుల దిగుబడి వచ్చిందన్నారు. ప్రకృతి వ్యవసాయంలో డ్రోన్‌ల వినియోగం చేయాలని, దీనివల్ల వ్యవసాయ కూలీల అవసరం ఉండద న్నారు. మా కౌలుపొలంలో 15రోజులకొకసారి డ్రోన్‌ల ద్వారానే పనులు చేపట్టామన్నారు. పొలాల్లో రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందులవల్ల వానపాములు అంతరించుకుపోయాయని, వీటిని ధర్మవరం క్షేత్రంలో అభివృద్ధి చేసి ఈ ప్రాంత రైతులకు దీన్ని మోడల్ పొలంగా తీర్చిదిద్దుతా మన్నారు. ఇటీవల మండలంలోని ధర్మవరంలో కౌలుకు తీసుకున్న 12 ఎకరాల పొలంలో దుక్కులు దున్ని ప్రకృతి వ్యవసాయ సేద్యం పనులు ప్రారంభించారు. పొలంలో నాగలిపట్టి ట్రాక్టర్ నడిపి దుక్కులు స్వయంగా దున్నారు. కాడెద్ల బండిపై పొలంలో సవారీ చేశారు. ఇది తనకెంతో ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఏరువాక పౌర్ణమి పురస్కరించుకుని పలువురు రైతులను లక్ష్మీనారాయణ సన్మానించారు.

# పెన్షన్ డబ్బుల ఆదా కోసం కేంద్రం కక్కుర్తి

**అగగ్నిపథ్ పథకంపై మండిపడ్డ సిపిఎం**
**తోణం రద్దు చేయాలని పోలిట్ బ్యూరో డిమాండ్**

న్యూఢిల్లీ,జూన్17 : కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన 'అగ్నిపథ్ పథకాన్ని సిపిఐ(ఎం) తీవ్రంగా వ్యతిరేకించింది. దీనివల్ల దేశ జాతీయ ప్రయోజనాలు దెబ్బతింటాయని పేర్కొంది. ఆ పార్టీ పొలిట్‌బ్యూరో ఈ మేరకు ఒక ప్రకటన విడుదలజేసింది. నాలుగేళ్ల కాలానికి కాంట్రాక్టు పద్ధతిలో సైనికులను రిక్రూట్ చేయడం వల్ల వృత్తి నైపుణ్యాలతో కూడిన సాయుధ బలగాల సామర్థ్యాన్ని పెంచడం సాధ్యం కాదని పేర్కొంది. పెన్షన్ డబ్బును ఆదా చేసుకోవడం కోసం ఈ పథకం తేవడమంటే మన వృత్తిపరమైన సాయుధ దళాల నైపుణ్యం, సామర్థ్యంపై తీవ్రంగా రాజీపడడమేనని పొలిట్‌బ్యూరో పేర్కొంది.
త రెండేళ్లుగా భారత సైన్యంలో ఎలాంటి రిక్రూట్‌మెంట్ లేదు. సాయుధ బలగాల్లోకి రెగ్యులర్ సైనికులను రిక్రూట్ చేసుకోవడానికి బదులు ఈ పథకాన్ని తీసుకొచ్చారు. దీనివల్ల కాంట్రాక్టు సైనికులు తమ నాలుగేళ్ల సర్వీస్ తర్వాత ఎలాంటి ఉపాధి అవకాశాలు లేకుండా మిగిలిపోతారు. ఇది చాలా ప్రమాదకరమైన పరిస్థితులకు తావిస్తుంది. వారు ప్రైవేట్ మిలీషియాగా పనిచేసే పరిస్థితివైపు నెట్టబడతారు. ఇప్పటికే తీవ్రమైన ఒడుదుడుకులకు గురవుతున్న మన సామాజిక వ్యవస్థపై దీని పర్యవసానాలు మరింత ప్రమాదకరంగా ఉంటాయి. పాధి భద్రతకు కనీస రక్షణ కూడా లేకుండానే అత్యున్నత త్యాగాలు చేయడానికి సిద్ధపడాలంటూ మన యువతకు పిలుపునివ్వడం నేరపూరితమైన చర్య అని పొలిట్‌బ్యూరో వ్యాఖ్యానించింది. ఈ పథకం గురించి ప్రభుత్వం ప్రకటించిన మరు క్షణమే దేశంలోని వివిధ ప్రాంతాల్లో అప్పటికప్పుడు పెద్దయెత్తున నిరసనలు, ఆందోళనలు చెలరేగాయంటే ఈ పథకం పట్ల ప్రజలు ఎంత ఆగ్రహంగా ఉన్నారో అర్థమవుతున్నది. ఈ రీత్యా అగ్నిపథ్ పథకాన్ని తక్షణమే రద్దు చేసి, సాయుధ బలగాల్లోకి రెగ్యులర్ రిక్రూట్‌మెంట్ వెంటనే చేపట్టాలని పొలిట్‌బ్యూరో డిమాండ్ చేసింది.

## టీఆర్ఎస్, ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీల విధ్వంసం

**సికింద్రాబాద్ ఘటనలో కుట్ర: బండి సంజయ్**

హైదరాబాద్,జూన్17: సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో జరుగుతున్న హింసాత్మక ఘటనలో కటు÷-ర ఉందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆరోపించారు. ఆర్మీ విద్యార్థులకు ఈ సమస్యతో ఎలాంటి సంబంధం లేదని అన్నారు. టీఆర్ఎస్,ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీలు కలిసి ఈ విధ్వంసానికి పాల్పడ్డాయని ఆరోపించారు . ఇది అనుకోకుండా జరిగిన సంఘటన కాదని ప్లాన్ ప్రకారమే జరిగిందని అన్నారు. ఇంత జరుగుతుంటే ఇంటెలిజెన్స్ ఏం చేస్తుందని ప్రశ్నించారు. ఆర్మీ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేయదని, అటువంటి వ్యక్తి నరేంద్ర మోడీ కాదని అన్నారు. కొంతమంది తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, వారి మాటలు వినొద్దని సూచించారు. రాష్ట్రంలో శాంతిభద్రతాలు క్షీణించాయని, ప్రభుత్వమే విధ్వాంసాలను పెంచిపోషిస్తుందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వాన్ని బద్నాం చేద్దామనే లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని సంజయ్ ఫైర్ అయ్యారు.

## సోనియాకు ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు

**ప్రకటన విడుదల చేసిన కాంగ్రెస్ పార్టీ**

న్యూఢిల్లీ,జూన్17: కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ ఆరోగ్యపరంగా ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కుంటున్నారని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జై రామ్ రమేష్ తెలిపారు. సోనియా గాంధీ ఆరోగ్య పరిస్థితిపై శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఓ ప్రకటనను విడుదల చేసింది. సోనియా ఆరోగ్య పరిస్థితిపై మరింత లోతుగా పర్యవేక్షణ చేస్తూ వైద్యులు చికిత్స అందజేస్తున్నారు. కొవిడ్ ఇన్ఫెక్షన్ కారణంగా ముక్కు నుండి విపరీతంగా రక్తస్రావం కావడంతో సోనియా ఈనెల 12న గంగారామ్ ఆస్పత్రిలో చేరిన విషయం తెలిసిందే. ఆస్పత్రిలో చేరిన వెంటనే కాంగ్రెస్ అధ్యక్షురాలికి వైద్యులు చికిత్స అందించారు. ఈ క్రమంలో సోనియాగాంధీకి దిగువ శ్వాసకోశంలో ఫంగల్ ఇన్ఫెక్షన్ గుర్తించిన వైద్యులు చికిత్స అందజేస్తున్నారు. అలాగే సోనియాగాంధీ ఇతర పోస్ట్ – కోవిడ్ లక్షణాలకు సంబంధించిన చికిత్స కూడా పొందుతున్నారని జైరామ్ రమేష్ వెల్లడించారు.

## రెండు కార్లు ఢీ: ఇద్దరు చిన్నారుల మృతి

న్యూఢిల్లీ,జూన్17: బీఎండబ్ల్యూ కారు, మరో కారును వేగంగా ఢీకొట్టింది. దీంతో అది పల్టీలు కొట్టి ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న వారిపై పడింది. ఈ సంఘటనలో పలువురు గాయపడగా అన్నాచెల్లెళ్లు అయిన ఇద్దరు పిల్లలు మరణించారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం ఉదయం 4.30 గంటలకు లోధీ రోడ్ ÷÷-లఓల్గ÷వర్ వద్ద వేగంగా వెళుతున్న బీఎండబ్ల్యూ కారు, వ్యాగన్ ఆర్ కారును బలంగా ఢీకొట్టింది. దీంతో ఆ కారు పల్టీలు కొట్టి ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న వారిపై పడింది. ఈ ప్రమాదంలో ఆరేండ్ల రోషిణి, పదేళ్ల ఆమె అన్న అమిర్ చనిపోయారు. వ్యాగన్ ఆర్ కారు డ్రైవర్‌తో సహా ఎనిమిది మంది గాయపడ్డారు.మరోవైపు బీఎండబ్ల్యూ కారు ఆగకుండా అక్కడి నుంచి వెళ్లిపోయింది. ఈ సంఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ ద్వారా బీఎండబ్ల్యూ కారు యజమానిని గుర్తించారు. అతడి ఇంటికి వెళ్లి ఆరా తీయగా కారును సర్వీస్ కోసం తన మేనల్లుడు సాహిల్ నారంగ్‌కు ఇచ్చినట్లు చెప్పాడు. దీంతో పోలీసులు నిర్మాణ్ విహార్‌లో నివాసం ఉంటున్న సాహిల్ ఇంటికి వెళ్లి అతడ్ని అరెస్ట్ చేశారు. సర్వీసింగ్ సెంటర్‌లో ఉన్న కారును స్వాధీనం చేసుకున్నారు. కాగా, బీఎండబ్ల్యూ కారును కొత్తగా కొనుగోలు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎయిర్‌పోర్ట్ నుంచి వస్తూ కారును డ్రైవ్ చేస్తున్న సాహిల్ నారంగ్, కారు స్పీడ్ దాని కంట్రోల్‌ను పరీక్షించే క్రమంలో వ్యాగన్ ఆర్ కారును బలంగా ఢీకొట్టినట్లు వెల్లడించారు.

## సికింద్రాబాద్ ఘటన దురదృష్టకరం

**కిసాన్‌ను, జవాన్‌ను రోడ్డున పడేసిన ప్రభుత్వం**
**మంత్రివేముల ప్రశాంత్ రెడ్డి**

హైదరాబాద్,జూన్17: సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఘటన దురదృష్టకరమని రాష్ట్ర రోడ్లు భవనాలు, గృహ నిర్మాణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. రైల్వేపోలీసు బలగాల కాల్పుల్లో ఒకరి మృతి చెందడం, పలువురికి గాయాలవడం పట్ల విచారం వ్యక్తం చేశారు. మొన్న కిసాన్ ను, నేడు జవాన్ ను రోడ్డు మీద పడేసిన ఘనత కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీదే అంటూ మండిపడ్డారు. ఓ వైపు ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అమ్ముతూ.. మరోవైపు పెట్రోల్, డీజిల్, గ్యాస్ సిలిండర్ ధరలను పెంచి, లక్షల కోట్లు ఆదాయం పొందుతున్న కేంద్రం.. దేశ రక్షణను గాలికి వదిలేసి ఖర్చుకు వెనుకాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'అగ్నిపథ్ పథకం' తీసుకొచ్చి దేశ రక్షణ కోసం తమ సేవలు అందించాలనుకునే యువతను కేంద్ర ప్రభుత్వం అవమానిస్తోందన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతులను, దేశానికి రక్షణగా నిలిచే సైనికులను నిర్లక్ష్యంగా చూడటం బాధాకరమన్నారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఘటనపై టీఆర్ ఎస్ హస్తం ఉందని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ ఆరోపించడాన్ని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. బీహార్, ఉత్తరప్రదేశ్ తో పాటు ఇతర రాష్ట్రాల్లో జరుగుతున్న ఆందోళనల వెనుక ఎవరు ఉన్నారని ప్రశ్నించారు. ఓటు బ్యాంకు రాజకీయాలు చేసే బీజేపీ నిర్ణయాల వల్ల నేడు దేశ వ్యాప్తంగా జరుగుతున్న అల్లర్లు కనిపించడం లేవా..? అన్ని ప్రశ్నించారు. బండి సంజయ్ లాంటి నాయకులు యువతను రెచ్చగొట్టడం వల్లే దేశంలో అశాంతి, అభద్రత భావం నెలకొందని ఆరోపించారు. ఆందోళనలు చేస్తున్న యువకులు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై శాంతియుతంగా, ప్రజాస్వామ్య బద్దంగా పోరాడుదామని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆస్తులకు ఎవరూ నష్టం కలిగించవద్దని కోరారు. నిరుద్యోగ యువత న్యాయమైన డిమాండ్ల పరిష్కారం పట్ల కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించి, సత్వరమే సమస్యకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.

## జగిత్యాలకు బిసి స్టడీ సర్కిల్

**హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే సంజయ్**

జగిత్యాల,జూన్17: జిల్లాకు బీసీ స్టడీ సర్కిల్ మంజూరు కావడంపై ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ హర్షం వ్యక్తంచేశారు. స్టడీ సర్కిల్ మంజూరుకు కృషిచేసిన బీసీ సంక్షేమ శాఖా మంత్రి గంగుల కమలాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. బీసీ స్టడీ సర్కిల్‌లో గ్రూప్ 1,2,3,4, ఇతర ఉద్యోగాలకు పోటీ పడుతున్న అభ్యర్థుల కోసం ఉచిత కోచింగ్ ఇస్తూ స్టడీ మెటీరియల్ కూడా అందజేస్తారని చెప్పారు.
ప్రస్తుతం జిల్లాకు మంజూరైన బీసీ స్టడీ సర్కిల్ మోతె రోడ్డులోని తన సొంత భవనంలో నడుస్తుందని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. శిక్షణ తీసుకునే అభ్యర్థులకు ఉచిత వసతి, భోజనం ఉంటుందని వెల్లడించారు. రాయికల్,జగిత్యాల పట్టణాలకు చెందిన అభ్యర్థులు మున్సిపల్ కమిషనర్లకు, జగిత్యాల అర్బన్, రూరల్, సారంగా పూర్, బీర్‌పూర్, రాయికల్ మండల అభ్యర్థులు ఎంపీడీవోలకు దరఖాస్తులు అందజేయాలని తెలిపారు. పూర్తి వివరాల కోసం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంక్షేమ శాఖ కార్యాలయంలో లేదా 9603681993 , 8341033333 మొబైల్ నంబర్లలో సంప్రదించవచ్చని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ వెల్లడించారు.

# సికింద్రాబాద్ ఘటన దురదృష్టకరం

### వరంగల్ యువకుడు ప్రాణాలు కోల్పోవడం బాధాకరం
### టిఆర్ఎస్‌పై నిందలు మోపడం దారుణం
### బండి సంజయ్ వ్యాఖ్యలు సరికాదన్న మంత్రి ఎర్రబెల్లి

హైదరాబాద్,జూన్17: సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఘటన దురదృష్టకరమని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుపేర్కొన్నారు. రైల్వే పోలీసుల కాల్పుల్లో ఓ విద్యార్థి మృతి చెందడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నానని తెలిపారు. ఈ ఘటనల వెనుక టీఆర్ఎస్ పార్టీ ఉందని బండి సంజయ్ వ్యాఖ్యానించడం సరికాదన్నారు. ఈ ఆరోపణలు ఆయన అజ్ఞానానికి నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు. మరి బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో జరుగుతున్న ఆందోళనల వెనుక ఎవరున్నారని అక్కడ టీఆర్ఎస్ ఉన్నదా.. అని ప్రశ్నించారు. ఓటు బ్యాంకు రాజకీయాలు చేసే మూర్ఖపు బీజేపీ నిర్ణయాల వల్ల నేడు దేశ వ్యాప్తంగా అల్లర్లు జరుగుతున్నాయని అన్నారు. బండి సంజయ్ లాంటి నాయకుల వ్యాఖ్యల వల్లే దేశంలో అశాంతి, అభద్రత ఏర్పడిందన్నారు. మొన్న కిసాన్‌ను, నేడు జవాన్‌ను రోడ్డున పడేసిన ఘనత బీజేపీకే దక్కుతుందన్నారు. అగ్నిపథ్ ప్రకటన చేసి.. దేశ రక్షణ కోసం తమ సేవలు అందించాలనుకునే యువతను బీజేపీ ప్రభుత్వం ఘోరంగా అవమానించిందని ధ్వజమెత్తారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నలను, మనకు రక్షణగా నిలిచే సైనికులను కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా చూడటం సరికాదని మంత్రి పేర్కొన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఘటన దురదృష్టకరమని, ఆ ఆందోళనలో మృతి చెందిన యువకుడు వరంగల్ జిల్లా ఖానాపురం మండలం దబీర్‌పేటకు చెందిన రాకేశ్ గా తేలడం, పలువురు గాయపడటం ఆవేదన కలిగిస్తున్నదని మంత్రి పేర్కొన్నారు. ఈ ఘటన పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులను మంత్రి ఆదేశించారు. మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఒక ఆనాలోచిత, ఆపరిపక్వ, అసంబద్ధ ఆలోచన వల్ల ఈ అనర్థాలు జరుగుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. దేశాన్ని రక్షించే త్రివిధ దళాలలో కొత్తగా యువతను తీసుకోవడానికి తెచ్చిన అగ్నిపథ్ పథకమే అర్థంలేని విధంగా ఉంది. దేశ స్థాయిలో కేవలం 46 వేల మందిని తీసుకోవడానికి ఇంత పెద్ద రాద్ధాంతం అవసరమా? పైగా 90 రోజులలో నియామకం, కేవలం రూ.30 వేల జీతం, 4 ఏండ్ల లో మళ్ళీ పరీక్ష పెట్టి, అందులో ఉత్తీర్ణులైన వారికే అవకాశం అన్నారు. 10వ తరగతి పాసైన విద్యార్థులను తీసుకుని, ఉద్యోగాలు రాని వారికి 4 ఏండ్లకు ఇంటర్ సర్టిఫికేట్ ఇస్తామనడం విడ్డూరంగా వుందన్నారు. మొన్న నల్ల వ్యవసాయ చట్టాలతో రైతుల, ఇవ్వాళ అగ్నిపథ్ లాంటి నిర్ణయాలతో కేంద్రం యువత ఉసురు పోసుకుంటున్నాదని ఆరోపించారు. ఇంతా చేసి, అల్లర్లలో పార్టీల పాత్ర ఉందన్న అనుమానాలు వ్యక్తం చేస్తూ యువతను అవమానిస్తున్నారన్నారు. దేశ వ్యాప్తంగా జరుగుతున్న అన్ని ఆందోళనల వెనుకా పార్టీలే ఉన్నాయా? కేంద్రంలో బిజెపి చేతగాని తనాన్నిపార్టీల మీద రుద్దడం న్యాయమా? మోడీ పాలనలో దేశంలో నిరుద్యోగ శాతం 5.6 శాతం నుండి 7.83 శాతానికి పెరిగిందని మంత్రి ఎర్రబెల్లి అన్నారు.

# అగ్రసేన్ గెహ్లాట్ ఇంట్లో సిబిఐ సోదాలు

### వ్యాపార లావాదేవీలపై పరిశీలన
### కక్షసాధింపు చర్యలే అంటున్న కాంగ్రెస్

జయపుర,జూన్17: రాజస్థాన్ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత అశోక్ గెహ్లాట్ సోదరుడు అగ్రసేన్ గెహ్లాట్ ఇంట్లో సీబీఐ అధికారులు శుక్రవారం ఉదయం సోదాలు నిర్వహించారు. అగ్రసేన్ గెహ్లాట్‌కు చెందిన వ్యాపార కార్యాలయాల్లోనూ తనిఖీలు



జరిపామని సీబీఐ వర్గాలు వెల్లడించాయి. కాగా అగ్రసేన్ గెహ్లాట్‌పై ఫెర్టిలైజర్ల ఎగుమతుల్లో అవకతవకల ఆరోపణలున్నాయి. ఈ ఆరోపణలపై ఈడీ ఇదివరకే దర్యాప్తు మొదలుపెట్టింది. 2007, 2009 సంవత్సరాల్లో పెద్ద మొత్తంలో ఎరువులను చట్టవిరుద్ధంగా విదేశాలకు ఎగుమతి చేశారని ఈడీ పేర్కొంది. అగ్రసేన్ గెహ్లాట్‌కు చెందిన 'అనుపమ్ కృషి' కంపెనీ 'సరఫ్ ఇంపెక్స్' అనే కంపెనీ ద్వారా పోటాష్‌ను విదేశాలకు ఎగుమతి చేసిందని ఆరోపించింది. ఎగుమతి చేసిన ఎరువులు రాజస్థాన్ రైతుల కోసం ఉద్దేశించినవని వెల్లడించింది. ఈ ఎరువుల కేసులో ఎక్స్‌పోర్టింగ్ కంపెనీ 'సరఫ్ ఇంపెక్స్'తోపాటు ఇతర కంపెనీలపై మనీల్యాండరింగ్ నిరోధక చట్టాల కింద ఈడీ దర్యాప్తు చేస్తోన్న విషయం తెలిసిందే. అగ్రసేన్ గహ్లోత్ ఇల్లు, వ్యాపార సముదాయాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో కేంద్ర దర్యాప్తు సంస్థ సోదాలు నిర్వహించింది. ఓ ఫర్టిలైజర్ కుంభకోణంపై తాజాగా కేసు నమోదు చేసిన కేంద్ర దర్యాప్తు సంస్థ.. ఈ తనిఖీలు నిర్వహించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ కేసుకు సంబంధం ఉన్న వారికి సంబంధించిన గుజరాత్, రాజస్థాన్, బంగాల్లోని మొత్తం 16 ప్రాంతాల్లో ఈ తనిఖీలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఇండియా పొటాష్ లిమిటెడ్‌కు అధికారిక డీలర్‌గా వ్యవహరించిన అగ్రసేన్ గహ్లోత్ సహా ఇతరులపై అవినీతి కేసు నమోదు చేసిన అనంతరం ఈ దాడులు నిర్వహించినట్లు చెప్పారు. దీనిని ప్రతీకార రాజకీయంగా అభివర్ణించింది. అలాంటి చర్యలతో తమ గొంతును నొక్కలేరని కాంగ్రెస్ అధికార ప్రతినిధి జైరాం రమేశ్ అన్నారు. సీఎం అశోక్ గెహ్లాట్ సోదరుడి ఇంట్లో ఏసీబీ సోదాలను కాంగ్రెస్ ఖండించింది. కక్షపూరిత రాజకీయ చర్యగా అభివర్ణించింది. హద్దులు దాటి చేసిన విద్వేషపూరిత రాజకీయ దాడి ఇదని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేష్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. గత మూడు రోజులుగా ఢిల్లీలో జరుగుతున్న నిరసనలను సీఎం గెహ్లాట్ ముందుండి నడిపిస్తున్నారు. అందుకే బీజేపీ నిస్సిగ్గుగా ఈ సోదాలకు ఉపక్రమించింది. అయినా మేము మౌనంగా ఉండబోం అని రాహుల్ గాంధీ అన్నారు.ఈడీ విచారణకు వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనలను ఆయన ప్రస్తావించారు.

# మిలిటరీ ప్రవేటీకరణలో భాగమే అగ్నిపథ్

### వెంటనే దాన్ని ఉపసంహరించుకోవాలి
### కాంగ్రెస్ ప్రచారకమిటీ ఛైర్మన్ మధుయాష్కీ

హైదరాబాద్,జూన్17: దేశ భద్రతకు వెన్నుముకలా నిలిచిన మిలటరీని ప్రైవేటీకరించే సన్నాహాల్లో భాగంగా తీసుకువస్తున్న అగ్నిపథ్ పథకాన్ని వెంటనే రద్దు చేయాలని తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ




చైర్మన్ మధు యాష్కీ గౌడ్ డిమాండ్ చేశారు. సికింద్రాబాద్ లో జరిగిన యువకుల ఆందోళనల్లో భాగంగా పోలీసులు కాల్పుల్లో రాకేష్ అనే యువకుడు మరణించడం అత్యంత దిగ్భ్రాంతిని కలిగించిందని, రాకేష్ మరణానికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. రాకేష్ కుటుంబానికి కోటి రూపాయల ఆర్థిక సాయాన్ని వెంటనే ప్రకటించాలన్నారు. ఒన్ ర్యాంక్ ఒన్ ఫెన్షన్ పథకానికి మంగళం పాడేలా నో ర్యాంక్.. నో ఫెన్షన్ పథకం అమలు చేయడంలో భాగంగా అగ్నిపథ్ కేంద్రం తీసుకువస్తోంది. మిలట్రీని ప్రైవేటీకరించడంతో పాటు, సైనిక విభాగాల్లో జీతభత్యాలు, ఇతర ఖర్చులు తగ్గించుకోవాలన్న దుర్మార్గమైన ఆలోచనతోన కేంద్రం ఈ పథకం తీసుకువస్తోంది. దీనిని కాంగ్రెస్ పార్టీ తరఫున తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు వెల్లడించారు. కరోనా కాలంనుంచి ఆర్మీలో రిక్రూట్ మెంట్ కోసం యువత ఎదురు చూస్తోంది. రెగ్యులర్ రిక్రూట్ మెంట్ చేయకుండా కాంట్రాక్ట్ ప్రాతిపదికన అగ్నిపథ్ పేరుతో రిక్రూట్ మెంట్లు చేసేందుకు కేంద్రం ఈ పథకాన్ని తీసుకువచ్చింది. సికింద్రాబాద్ లో శాంతియుతంగా నిరసన చేస్తున్న యువతపై పోలీసులు లాఠీఛార్జ్, కాల్పులు జరపడం అత్యంత అమానుషం. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నా. ?కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా యువకుల సహనాన్ని ఇంకా పరీక్షించకుండా వెంటనే రిక్రూట్ మెంట్ మొదలు పెట్టాలని యాష్కీ డిమాండ్ చేశారు.

# జగిత్యాల జిల్లాలో వైద్య కళాశాల ఏర్పాటు చేస్తున్నందుకు సీఎం కేసీఆర్ కఅతజ్ఞత ఏకగ్రీవ తీర్మానం

**విద్యా, వైద్య రంగాల పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ : మంత్రి కొప్పుల ఈశ్వర్**

**హరితహారం కింద లక్ష్యాల మేరకు మొక్కలు నాటి సంరక్షించాలి**

జగిత్యాల జూన్ 17 (ప్రజా మంటలు) : జగిత్యాల జిల్లాలో మొదటి విడతలో వైద్య కళాశాల మంజూరు చేశామని, 150 ఎంబీబీఎస్ సీట్ల తో వైద్య కళాశాల ప్రారంభానికి అవసరమైన అనుమతులు లభించాయని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వివక్షకు గురైన విద్యా, వైద్య రంగాల అభివఅద్ధి కోసం సీఎం కేసీఆర్ చర్యలు తీసుకుంటున్నారని, రాష్ట్రంలో పేద ప్రజలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. శుక్రవారం స్థానిక వీ.కే.బి. ఫంక్షన్ హాల్ లో జడ్పీ చైర్






పర్సన్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లాప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. జగిత్యాల జిల్లాలో మొదటి విడతలో వైద్య కళాశాల, అనుబంధ ఆసుపత్రి నిర్మాణ పనులు పూర్తి చేసి, ఈ సంవత్సరం తరగతులు ప్రారంభిస్తున్నందుకు సీఎం కేసీఆర్ కు కఅతజ్ఞతలు తెలుపుతూ జడ్పీ సమావేశ ఏకగ్రీవ తీర్మానం చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కేవలం హైదరాబాద్ మహానగరంలో మాత్రమే డయాలసిస్ కేంద్రాలు ఉండేవని, ప్రస్తుతం ధర్మపురి, కోరుట్ల పట్టణాల్లో సైతం ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు.

సభా అధ్యక్షులు జడ్పీ చైర్ పర్సన్ శ్రీమతి దావా వసంత మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయం తో పని చేస్తూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందచేయాలని తెలిపారు.జిల్లాకు మొదటి విడతలో 150 ఎంబీబీఎస్ సీట్లతో వైద్య కళాశాలను మంజూరు చేసినందులకు సీఎం కేసీఆర్ కు కఅతజ్ఞతలు తెలియచేశారు.
జిల్లా కలెక్టర్ జి. రవి మాట్లాడుతూ మన ఊరు మన బడి కింద జిల్లాలో 274 పాఠశాలలను మొదటి విడత మంజూరు చేసామని, వాటిలో 248 పాఠశాలలకు పరిపాలన అనుమతులు మంజూరు చేశామని తెలిపారు. వీటిలో 22 పాఠశాలలకు ప్రతిపాదనలు రూ.30 లక్షలకు పైగా ఉన్నందున టెండర్లు పిలిచామని తెలిపారు. మిగిలిన 226 పాఠశాల నిర్వహణ కమిటీలకు అభివఅద్ధి పనుల అప్పగించడం జరిగిందని ,లీవీటిలో 117 పాఠశాలల్లో 15% ప్రతిపాదిత నిధులు విడుదల చేశామని కలెక్టర్ తెలిపారు.
జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ మన ఊరు మన బడి కార్యక్రమం అమలు పై అధికారులు ప్రత్యేక దఅష్టి సారించాలని సూచించారు. జగిత్యాల ప్రాంతంలో 150 ఎంబీబీఎస్ సీట్ల తో వైద్య కళాశాల ప్రారంభించడం పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు.
కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ పాఠశాలల్లో అభివఅద్ధి పనుల్లో భాగంగా విద్యార్థులకు అవసరమైన మేర అదనపు తరగతులను నిర్మించాలని సూచించారు. రైతులకు విద్యుత్ మోటార్ కనెక్షన్లు ఇవ్వాలని విద్యుత్ శాఖ ఎస్సి ని ఆదేశించారు.

జడ్పీ సర్వ సభ్య సమావేశంలో వ్యవసాయ శాఖ,ఉద్యాన శాఖ, సహకార శాఖ, పశుసంవర్ధక శాఖ, పల్లె ప్రగతి, విద్యా శాఖ వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ రాజ్, విద్యుత్ శాఖ వంటి వివిధ శాఖలపై చర్చించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ కవర్ల వాడకం తగ్గించుకునేందుకు సమావేశం కు హాజరైన ప్రజా ప్రతినిధులకు, అధికారులు కు, పాత్రికేయులకు జ్యూట్ బ్యాగులను అందచేశారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర శేఖర్ గౌడ్, డి.సి.ఎం.ఎస్. చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, జడ్పీ సీఈఓ సుందర వరద రాజన్ ,జిల్లా అధికారులు జెడ్పీటీసీలు, ఎంపీపీలు , రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, చిటి వెంకట్రావు, సంబంధిత అధికారులు తదితరులు, ప్రజా ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గన్నారు.

# సికింద్రాబాద్ దాడి ఘటన దురదృష్టకరం

### మోడీ ప్రకటనతో యువత ఆందోళనలో ఉంది
### ట్విట్టర్‌లో స్పందించిన టీపీసీసీ చీఫ్ రేవంత్

హైదరాబాద్,జూన్17: సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో జరిగిన దాడి ఘటనపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ట్విట్టర్ వేదికగా స్పందించారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో ఈ రోజు జరిగిన ఘటన దురదృష్టకరం అన్నారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ఆర్మీ విద్యార్థుల మనోభావాలకు భిన్నంగా చేసిన నిర్ణయ ఫలితం ఇది అని పేర్కొన్నారు. దేశభక్తితో సైన్యంలో చేరడానికి సిద్ధపడిన యువత ఇంతలా ఆందోళనకు దిగారంటే అగ్నిపథ్' సరైనది కాదని స్పష్టం అవుతోంది. ప్రభుత్వం పాత విధానాన్నే కొనసాగించాలని అంటూ రేవంత్ ట్వీట్ చేశారు. మరోవైపు సికింద్రాబాద్ ఘటనతో ఎన్ఎస్‌యూఐకి సంబంధం లేదని అధ్యక్షుడు బల్మూరి వెంకట్ ప్రకటించారు. కాగా... 'అగ్నిపథ్'ను రద్దు చేయాలంటూ ఈరోజు ఉదయం ఆర్మీ అభ్యర్థులు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌పై దాడి చేశారు. రైళ్లపై రాళ్లతో దాడి చేసి అద్దాలు ధ్వంసం చేశారు. అంతేకాకుండా మూడు రైళ్లకు నిప్పు పెట్టారు. ప్లాట్‌ఫాంలపై రాళ్లతో దాడి చేస్తూ పూర్తి ధ్వంసం చేశారు. వేలాదిగా ఆర్మీ అభ్యర్థులు స్టేషన్‌లోకి చొచ్చుకురావడంతో పోలీసులు వారిని అదుపుచేయలేకపోయారు. చివరకు ఆందోళనకారులపై పోలీసులు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో పలువురు అభ్యర్థులు గాయపడినట్లు తెలుస్తోంది. మరోవైపు సికింద్రాబాద్ ఘటన నేపథ్యంలో



ఆ వైపుగా రాకపోకలను పోలీసులు నిలిపివేశారు. సికింద్రాబాద్ క్లాక్ టవర్ దగ్గర నుంచి ట్రాఫిక్‌ను మళ్లించారు. ఇటు బోయిన్‌పల్లి మదర్ తెరిసా స్టాచ్యూ దగ్గర నుంచి పోలీసులు దారి మళ్లించారు. సికింద్రాబాద్ స్టేషన్‌కు వస్తున్న అన్ని బస్సులను, అన్ని రోడ్లను బంద్ చేశారు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం నుంచి ఒక ఆటో, బస్సు లేకుండా ఎక్కడికి వెళ్లాలో తెలియక ప్రయాణికులు కిలోమీటర్ల మేర నడిచి వెళుతున్నారు.

## నిఘా వ్యవస్థ నిద్ర పోతుందా: రఘునందన్

**సికింద్రాబాద్ ఘటన వెనక కుట్ర**

**ప్రభుత్వ తీరును తప్పుపట్టిన ఈటెల**

హైదరాబాద్,జూన్17: తెలంగాణలో నిఘా వ్యవస్థ నిద్రపోతోందా అని ఎమ్మెల్యే రఘునందన్‌రావు ప్రశ్నించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ టీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం కలిసి పోటీ చేయడానికి రంగం సిద్ధమని ప్రకటించారు. ప్రభుత్వ కుట్రలో భాగంగానే సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌పై దాడి చేశారని ఆరోపించారు. అభ్యర్థుల ముసుగులో ఎంఐఎం, టీఆర్ఎస్, కాంగ్రెస్ గూండాలు విధ్వంసం సృష్టించారని మండిపడ్డారు. ఘటనపై సీఎం కేసీఆర్, హోమ్ మంత్రి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. అగ్నిపథ్‌పై చర్చకు సిద్ధం.. ట్విటర్ పక్షి వస్తారా? అని రఘునందన్‌రావు ప్రశ్నించారు. ఇదిలావుంటే రాజకీయంగా మోదీ ప్రభుత్వాన్ని ఎదుర్కొనే దమ్ములేక.. అప్రదిష్టపాలు చేయాలన్న నీచమైన కుట్రతోనే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో అల్లర్లు సృష్టించారని మాజీ మంత్రి ,బీజేపీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. ప్రభుత్వాల్లో ఉన్న వారు, బాధ్యత గలిగిన రాజకీయ పార్టీలు ఎక్కడ కూడా హింసను ప్రోత్సహించవన్నారు. రాజకీయాల్లో ప్రజల హృదయాను గెలుచుకోవాలన్నారు. ప్రజాక్షేత్రంలో పలుకుబడి కోల్పోయినటువంటి కొన్ని పార్టీలు..అసహనంతో ప్రజలను ఇబ్బంది పెట్టడం దుర్మార్గమైన చర్య మండిపడ్డారు. శాంతియుతంగా కొందరు నిరసన తెలపాలని వస్తే..వారిలో సంఘ విద్రోహ శక్తులు చొరబడి ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేశారన్నారు. రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లలో అత్యంత కట్టుదిట్టమైన భద్రతా, నిఘా ఉంటుందన్న ఈటెల..ఇలాంటి ప్రాంతాల్లో.. అల్లర్లు జరగడం అనుమానాలకు తావిస్తోందని చెప్పారు. నిరసనల గురించి ముందే తెలిసినా..కంట్రోల్ చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం..పట్టించుకోకుండా వాటిని



ప్రోత్సహించిందా అన్న అనుమానం కలుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే ఆందోళనకారుల రూపంలో విధ్వంసం సృష్టించిందని భావిస్తున్నట్లు తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈటెల రాజేందర్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరపకపోతే.. సీబీఐ ద్వారా విచారణ చేయించాలని కేంద్రాన్ని కోరతామని తెలిపారు. అటు అగ్నిపథ్ పథకం వల్ల నిరుద్యోగుల భవిష్యత్?కు ఎలాంటి ఇబ్బంది ఉండదని ఈటెల రాజేందర్ వెల్లడించారు. ఒక వేళ దీనిపై అభ్యంతరాలంటే కేంద ప్రభుత్వంతో చర్చలు జరిపాలని సూచించారు. మోదీ ప్రభుత్వం ప్రజా కోణంలో ఆలోచిస్తుందని చెప్పారు. ప్రజలు వ్యతిరేకించిన చట్టాలు, ప్రజలు ఇబ్బందులు పడే చట్టాలను గతంలో రద్దు చేసిన సందర్భాలున్నాయన్నారు.



కరీంనగర్ నగర మేయర్ యాదగిరి అపర్ణ-సునీల్ రావు నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, ప్లానింగ్ కమిటీ ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ దంపతులు, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి, కార్పొరేటర్లు నాయకులు

## అక్రమ రవాణాకు చెక్ రాంనగర్ బార్డర్ చెక్ పోస్ట్

### సెంట్రల్ జోన్ డీసీపీ అశోక్ కుమార్

**భీమదేవరపల్లి జూన్ 17 (ప్రజామంటలు):** వరంగల్ కమిషనర్ తరుణ్ జోషి ఉత్తర్వుల మేరకు బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అక్రమ రవాణా జరగకుండా వంగర పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రాంనగర్ తండా దగ్గర సిద్దిపేట - హనుమకొండల సరిహద్దు బార్డర్ చెక్ పోస్ట్‌ని ఏర్పాటు చేసినట్లు సెంట్రల్ జోన్ డీసీపీ






అశోక్ కుమార్ అన్నారు. సరిహద్దు చెక్ పోస్ట్ సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. రాంనగర్ రోడ్ వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డ్ నీ ఏర్పాటు చేశారు. అనంతరం ప్రజలతో సమావేశమై పోలీసు వారి విధులు మరియు 4 జీలు అనగా గుడుంబా, గంజాయి, గుట్కా, గేమింగ్ అక్ట్, గురించి ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో కాజీపేట ఎసిపి శ్రీనివాస్, ఎల్కతుర్తి సీఐ శ్రీనివాస్, వంగర ఎస్ఐ మౌనిక రెడ్డి, ములుకనూరు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 2వ వార్డు పట్టణ ప్రగతిలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

**జనగామ జూన్ (ప్రజామంటలు):** 2వ వార్డు పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి వార్డు లోని పలు సమస్యలను పరిష్కరించారు. జలజ వాటర్ ప్లాంట్ వద్ద మోరిని పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. నీరు నిల్వ ఉండకుండా ప్రజలు దోమల బారిన పడకుండా మోరీలు శుభ్రత ఉండాలని తగు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ అనిత,



వాంకుడోత్ వైస్ చైర్ పర్సన్ మేకల రాంప్రసాద్, ఫ్లోర్ లీడర్ మారబోయిన పాండు, వార్డు ఆఫీసర్ యాకూబ్, వార్డు కమిటీ సభ్యులు దస్తగిరి, కమిషనర్, ఏఈ, టిపిఓ, ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే ఇక జైలుకే : ఎస్సై సుధాకర్

### 13 మంది మందు బాబులకు జరిమానా



**చిగురుమామిడి జూన్ 17 (ప్రజామంటలు):** చిగురుమామిడి మండలంలో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపైన ఇటీవల కేసులు నమోదు కాగా శుక్రవారం రోజున వారిని కరీంనగర్ జిల్లా కేంద్రం లోని ఎక్సైజ్ కోర్టులో హాజరు పర్చగా ఎక్సైజ్ కోర్టు మెజిస్ట్రేట్ శ్రీనిజ గారు ఒక్కొక్కరికి 1500, చొప్పున మొత్తం 13 మంది పైన 19,500 జరిమానా విధించారు అని ఎస్సై సుధాకర్ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే ఇక జైలుకు వెళ్లడం ఖాయమని ఆయన తెలిపారు.



హనుమకొండకు చెందిన ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జి వెంకన్న జనగామలో ఎస్సీ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులుగా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం లోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్యను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

## అగ్నిపథ్‌ను వెంటనే రద్దు చేయాలి

**జనగామ జూన్ 17 (ప్రజామంటలు):** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అగ్నిపథ్ పథకాన్ని వెంటనే రద్దు చేయాలని సిపిఐ (యంయల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి మామిండ్ల




రమేష్ రాజా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో మండల కార్యదర్శి జీడి సోమయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ రాజా మాట్లాడుతూ.... ఆర్మీలో సైనికులను కాంట్రాక్టు పద్ధతిలో రిక్రూట్మెంట్ చేయడం మూలంగా సాయుధ బలగాల సామర్థ్యం దెబ్బతింటుందని అన్నారు. పెన్షన్ డబ్బు ఆదా చేయడం కోసం ప్రభుత్వం ఈ పథకం తీసుకురావడం మూర్?పు చర్యగా అభివర్ణించారు. కాంట్రాక్టు విధానం వల్ల వృత్తిపరమైన, సాయుధ బలగాల నైపుణ్యం, సామర్థ్యంపై ప్రభావం ఉంటుందని తెలిపారు. గత రెండేళ్లుగా రిక్రూట్మెంట్ లేదని, నాలుగేళ్ల సర్వీస్ తర్వాత ఉపాధి లేకుండా పోతారని, అందువల్లనే ఈ పథకం పట్ల దేశ వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయని తెలిపారు. ఇవి కేంద్రం సృష్టించిన నిరసనలని, కేంద్ర ప్రభుత్వ వైఖరి కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆర్మీలో రెగ్యులర్ రిక్రూట్మెంట్ చేయాలని, నిరుద్యోగ యువత జీవితాలతో పాలకులు చెలగాటం ఆడవద్దని అన్నారు. 15 నెలల్లో 10 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించడం మోసపూరితమని పేర్కొన్నారు. సికింద్రాబాదులో జరిగిన కాల్పుల్లో మరణించిన మృతుడి కుటుంబానికి రూ. 40 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ (యంయల్) లిబరేషన్ జిల్లా సహాయ కార్యదర్శి మాన్యపు బుజేందర్, జిల్లా నాయకులు, అఖిల భారత ప్రగతిశీల మహిళ సంఘం (ఐప్వా) జిల్లా కార్యదర్శి అనంతోజు రజిత, రివల్యూషనరీ యూత్ అసోసియేషన్ (ఆర్.వై.ఏ) జిల్లా కన్వీనర్ దుస్సా శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

### గౌరవెల్లి ప్రాజెక్టును ప్రారంభించాలని

## 3వ రోజుకు చేరిన దీక్ష

**చిగురుమామిడి జూన్ 17 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గంలోని గౌరవెల్లి నీటి పారుదల ప్రాజెక్ట్ ద్వారా హుస్నాబాద్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు గోదావరి నీటిని అందేలా చేయాలని చిగురుమామిడి మండలంలోని రైతులు ఐక్య వేదికగా ఏర్పడి, రైతు ఐక్య వేదిక మండల అధ్యక్షులు పన్యాల భూపతి రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గౌరవెల్లి ప్రాజెక్టును వెంటనే ప్రారంభించాలని నిరసన దీక్షా కార్యక్రమానికి శుక్రవారం టీఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త సాగు నీరు అందేలా చూశారని వారు తెలిపారు.ఆ గ్రామం యొక్క 693 ఇండ్లకు గాను 683 ఇండ్లకు ఆర్థిక సాయం అందగా 1.5% మాత్రమే పెండింగ్ ఉండగా, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 2013 భూ సేకరణ చట్టం లోబడే నష్ట పరిహారం అందిస్తామని మంత్రి, ఎమ్మెల్యే చెప్తున్నారు. కానీ ఇప్పుడు అభివృద్ధి బాటలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలకు కాంగ్రెస్ పార్టీ పూనుకున్నదని వారు అన్నారు.




శ్రీనివాస్ రెడ్డి, రైతు బంధు జిల్లా నాయకులు సాంబారి కొమురయ్య, టీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు పెసరి రాజేశం, చిగురుమామిడి సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, నవాబుపేట సర్పంచ్ సుద్దాల ప్రవీణ్, బిసి సెల్ మండల అధ్యక్షులు హనుమండ్ల సత్యనారాయణ టీఆర్ఎస్ మండల మండల నాయకులు ముక్కెర సదానందం,ఒంటెల కిషన్ రెడ్డి లు సంఘీభావం తెలిపారు. అనంతరం టీఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రైతు బంధు నాయకులు సాంబారి కొమురయ్య ,మండల టీఆర్ఎస్ ఉపాధ్యక్షులు పెసరి రాజేశం మాట్లాడుతూ గతంలో 1.42 టిఎంసి లు ఉన్న గౌరవెల్లి ప్రాజెక్టును మన ప్రియతమ నాయకులు,హుస్నాబాద్ అభివృద్ధి ప్రధాత శాసన సభ్యులు వొడితల సతీష్ కుమార్ గారి చొరవతో 8.23 టిఎంసి లు పెంచి రీడిజైన్ చేసి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు

భూసేకరణ చట్టం ద్వారా 3816 ఎకరాలకు గాను నష్టపరిహారం అందించారని కేవలం 84 ఎకరాలు మాత్రమే నష్టపరిహారం అందలేదని, వారితో చర్చించి వారికి నష్టపరిహారం అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని, ప్రజలు ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని,గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ 8 ఏండ్లలో శాసన సభ్యులు చేసిన అభివృద్ధి ఓర్వలేక గౌరవెల్లి ప్రాజెక్టును ఆపాలని చూస్తున్నారని వారు అన్నారు. ఇప్పటికైనా గౌరవెల్లి ముంపు ప్రజలు శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ ని సంప్రదించి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు నీరు అందేలా చేసి రైతుల కష్టాలను తీర్చుటలో సహకరించాలని వారు తెలిపారు. గురువారం రోజున సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దగ్ధాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వారు తెలిపారు.

## ఆందోళనకారులు ఆలోచించండి

సమస్య మీది కావొచ్చు, ప్రజల సమస్య కావొచ్చు కష్టం కలిగినప్పుడే ఆవేదనలోంచి వచ్చేదే ఆందోళన....ఈ ఆందోళనను వివిధ రూపాలలో నిరసన వ్యక్తం చేయొచ్చు.




కానీ ప్రజలకు నష్టం కలిగే విధంగా, ప్రజల ఆస్తులను ధ్వంసం చేసేలా ఉండొద్దు. ప్రజల అవసరాలు తీర్చే వాటి మీద, ప్రజాకోసం ఉపయోగపడే వాటి మీద మీరు నిరసనతో ధ్వంసం చేయడం వలన ఆ నష్టం ఎవరి మీద భారం పడుతుంది. ఆ భారం అంతా మళ్ళీ ప్రజల మీదనే పడుతుంది. సమస్యను జటిలం చేయడమే కాకుండా ప్రజలకు నష్టం వాటిల్లేలా చేసే చర్యలను ప్రతిఒక్కరు తీవ్రంగా ఖండించాల్సిందే. రోడ్ల మీద ధర్నాలు, రాస్తారోకోలు చేయడం వల్ల, రైల్వే స్టేషన్లో ధర్నాలు చేయడం విధ్వంసం చేయడం వలన వివిధ కార్యక్రమాలకు వెళ్లే ప్రజలకు ఎంత నష్టం వస్తుందో ఆలోచించారా? ఆసుపత్రికి వెళ్ళేవాళ్ళు ఉంటారు. ఇంటర్వ్యూలకు వెళ్లే వాళ్ళు ఉంటారు. తీర్థయాత్రలకు వెళ్లే వాళ్ళు ఉంటారు. చనిపోయేవాళ్ల అంతక్రియలకు వెళ్ళేవాళ్ళు ఉంటారు, ఉద్యోగాలలో చేరేవాళ్ళు ఉంటారు. ఇలా ఒక్కటేమిటి అనేక రకాల కార్యక్రమాలు ఉంటాయి. మీరు చేసే ఆందోళన, విధ్వంసం ఎంత మందికి నష్టం, కష్టం కలుగుతుందో ఆలోచించారా? ఎవ్వరి వలన మీకు నష్టం కలుగుతుందో, ఏ ప్రభుత్వం వలన నష్టం కలుగుతుందో ఆ ప్రభుత్వ శాఖలముందు ధర్నాలు చేయండి. ఆ శాఖ కార్యాలయం ముందు ఆందోళన చేయండి. మీరు చేసే విధ్వసం వలన దేశ ప్రజలకు నష్టం జరగడమే కాకుండా, దేశ భద్రతకే ముప్పు వాటిల్లుతుంది. ఆందోళసామాన్య ప్రజలకు నష్టం కలిగేలా ఆందోళనలు, దేశ భద్రతకు ముప్పు కలిగించే చర్యలు చేయవద్దని విజ్ఞప్తి.

వై. సంజీవ కుమార్,
ప్రెసిడెంట్ , స్కై ఫౌండేషన్

## ఉచిత నోట్ పుస్తకాల పంపిణీకీ దరఖాస్తుల ఆహ్వానం

### హరి అశోక్ కుమార్, రాష్ట్ర సెక్రెటరీ జనరల్, తెలంగాణ మున్నూరు కాపు సంఘం

**జగిత్యాల జూన్ 17 (ప్రజామంటలు):** హైదరాబాద్ లోని కాచిగూడ మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం ఆధ్వ



ర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపు విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు మున్నూరు కాపు ట్రస్ట్ బోర్డ్ అందజేస్తున్నట్లు తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర సెక్రెటరీ జెనరల్ హరి అశోక్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన జిల్లా కేంద్రం లోని బ్రాహ్మణవాడ పుప్పాల నారాయణ పటేల్ భవన్ లో విలేకరులతో మాట్లాడారు. మున్నూరు కాపు విద్యార్థులకు 2022-2023 సంవత్సరంలో 8,9,10 తరగతి పేద విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు పంపిణీ చేపట్టిన ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ప్రొఫెసర్ మ్యాడం వెంకట్ రావుకు తమ సంఘం తరపున ధన్యవాదాలు తెలిపారు. దరఖాస్తు ఫారం లను ఈ నెల 22 వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం కాచిగూడ, హైదరాబాద్ లో రూ. 5 లు మాత్రమే చెల్లించి పొందగలరని పేర్కొన్నారు. దరఖాస్తులను జులై 10లోగా ట్రస్ట్ బోర్డ్ ఆఫీస్‌లో అంద జేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మున్నూరు కాపు యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బందారి విజయ్, కార్యదర్శి క్యాస రఘునందన్ రెడ్డి,ఉపాధ్యక్షుడు వొద్నాల జగన్, మున్సిపల్ కౌన్సిలర్ కూసరి అనిల్ కుమార్, సీనియర్ సిటిజెన్స్ జిల్లా సహాయ అధ్యక్షుడు పి.సి. హన్మంత్ రెడ్డి, నాయకులు పుప్పాల కిషోర్ కుమార్, లైసెట్టి వెంకటి, హరి రవీందర్, చిందం మనోహర్ పటేల్, భూతం ఆనంద్, కొండెం గారి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



## రెడ్డి స్ట్రీట్‌లో పట్టణ ప్రగతి

**జనగామ జూన్ 17 (ప్రజామంటలు):** పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రెడ్డి స్ట్రీట్ లో పర్యటించారు. పెద్ద డ్రైన్ నుండి పేరుకుపోయిన చెత్తను తొలగించారు. సైడ్ పక్కన వున్న చెత్త చెదారం కూడా తొలగించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యులు మాట్లాడుతూ.... అప్పుడప్పుడు ఇలా స్పెషల్ డ్రైవ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త, 27 వార్డు ప్రత్యేక అధికారి జితేందర్ రెడ్డి, మున్సిపల్ అధికారి మంద లక్ష్మి, లైన్ మెన్ ఏల ప్రదీప్, ఆర్ పి నాగమణి, వార్డు సభ్యులు జైన రమేశ్ చెంచారపు బుచ్చిరెడ్డి, ఎర్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మీ, షాదీ ముభారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా. రాజయ్య

**వేలేరు జూన్ 17 (ప్రజామంటలు):** హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని రైతువేధిక ధర్మసాగర్ మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన కళ్యాణలక్ష్మీ & షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ తొలి ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డాక్టర్. తాటికొండ రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని 39 మంది లబ్ధిదారులకు 39,04,524/- రూపాయలు విలువైన కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రాష్ట్రం వచ్చిన కొత్తలో కళ్యాణలక్ష్మి పథకం ఇవ్వమని ముఖ్యమంత్రి కెసిఆర్ ని ఎవరు అడుగలేదు అయినప్పటికీ గొప్ప మనసున్న మహారాజు మహిళల పక్షపాతి కెసిఆర్. పేదింటి ఆడపిల్లలకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలు గొప్ప వరమని ఎమ్మెల్యే అన్నారు.

## అందమైన హరితం అంజనీ పుత్రుడి అపు'రూపం'

**సికింద్రాబాద్ జూన్ 17 (ప్రజామంటలు):** పచ్చని చెట్ల మధ్య ప్రకృతి ఒడిలో కొలువై ఉన్న ఆంజనేయుడు భక్తుల చూపులను ఇట్టే కట్టిపడేస్తున్నాడు. బన్సీలాల్



పేట డివిజన్ భోలక్ పూర్లోని హన్మాన్ టెంపుల్ ఆవరణలో ఇటీవల హనుమాన్ జయంతి రోజున హనుమంతుడి భారీ విగ్రహాన్ని నిర్మించి, ప్రతిష్టించారు. ఆలయ పరిసర ప్రాంతాల్లోని పెద్ద భవంతుల టెర్రస్ లపైకి వెళ్ళిన వారికి తన భారీ రూపంతో కనువిందు చేస్తున్నాడు ఈ రాంబంటు.



జనగామ జిల్లా రఘునాథపల్లి మండల కేంద్రంలోని కాటన్ మిల్లు వెనుక శిథిలావస్థకు చేరుకున్న కరెంట్ పోల్ తక్షణమే కొత్త పోల్ బిగించాలని అదికార్లకు రైతుల విజ్ఞప్తి.

కరీంనగర్ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బాసర ట్రిపుల్ ఐ.టి. విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయాలని విద్యాశాఖ మంత్రి దిష్టిబొమ్మ దగ్దము





జగిత్యాల జెడ్పి సర్వసభ్య సమావేశం శుక్రవారం జెడ్పి అధ్యక్షురాలు దావ వసంత అధ్యక్షతన జరుగగా ప్లాస్టిక్ వినియోగంపై చర్చ జరిపి జ్యూట్ బ్యాగ్స్ అధికారులకు, పాత్రికేయులకు అందించారు.

## ప్రభుత్వ భూములకు హద్దులు వేసిన ఎమ్మార్వో

**తరిగొప్పుల జూన్ 17 (ప్రజామంటలు):** ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో అరుణ తెలిపారు. మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 275 కు సంబంధించిన భూమికి ఆరు నెలల క్రితం హద్దులు పెట్టినారు. కానీ ఆ ప్రభుత్వ భూమిని పక్కనున్న రైతులు వాటిని తీసివేసి



భూమిని వినియోగించు కుంటున్నారని తెలుసుకొని ప్రభుత్వ భూమి చుట్టూ సరిహద్దులలో కాలువ తీయించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో ప్రభుత్వ భూమి ఎవరు ఆక్రమించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడును అని హెచ్చరించారు.

## కాంగ్రెస్ నేతను పరామర్శించిన పురురవరెడ్డి

**సికింద్రాబాద్ జూన్ 17 (ప్రజామంటలు):** సనత్ నగర్ నియోజకవర్గం రామ్ గోపాల్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, సనత్ నగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలు ఓరం ప్రియాంక తండ్రి ఓరం వీరాస్వామి



గత వారం అనారోగ్యంతో సికింద్రాబాద్ విజయ హెల్త్ కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న యువజన కాంగ్రెస్ నాయకులు మర్రి పురురవ రెడ్డి శుక్రవారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఆయన తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారికి పార్టీ అండగా ఉంటుందని భరోస ఇచ్చారు. మర్రి పురురవ రెడ్డి వెంట సనత్ నగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షురాలు ఓరం ప్రియాంక, స్థానిక నాయకులు కిరీటా, వికాస్, సురేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## నట్టల మందు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్

**హుస్నాబాద్ జూన్ 17 (ప్రజామంటలు):** హుస్నాబాద్ పట్టణం లోని ఆరేపల్లి లో శుక్రవారం గొర్రెలకు ఉచిత నట్టల మందు పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్



చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న ప్రారంభించారు. ప్రభుత్వం గొర్రెలకు నట్టల నివారణ కోసం మందులను అందజేస్తుందని గొర్రెల పెంపకం దారుల అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఐ లేని అనిత, ఏడిఏ వెంకటరెడ్డి, పశువైద్యాధికారి విజయ భార్గవ్, కౌన్సిలర్లు మ్యా ధర బోయిన వేణు, దొడ్డి శ్రీనివాస్, బొజ్జ హరీష్, కో ఆప్షన్ సభ్యులు ఐ లేని శంకర్ రెడ్డి ,ఎం డి ఆయుబు, యాదవ సంఘం అధ్యక్షుడు గొర్ల కొమురయ్య, గొర్రెల పెంపకం దారుల సంఘం అధ్యక్షుడు కాశి బోయిన సంపత్ మాజీ వార్డు సభ్యులు గొర్రెల పెంపకం దారులు పాల్గొన్నారు.



పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా జనగామ జిల్లా కేంద్రంలోని 23, 2, 19వ వార్డులలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి

# జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన

**కరీంనగర్ జూన్ 17 (ప్రజామంటలు):** నేషనల్ హెరాల్డ్ పత్రికలో అవినీతి జరిగిందనే తప్పుడు ఆరోపణలతో ఈడీ విచారణ పేరుతో ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, యువనేత రాహుల్ గాంధీ నీ అణచివేయాలని చూస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ వైఖరికి




నిరసనగా పిసిసి ఇచ్చిన పిలుపు మేరకు, నేడు కరీంనగర్ పట్టణంలోని ఇన్ కం టాక్స్ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ,ఈ దేశంలో అరాచక పాలన సాగుతున్నది, సంఘర్షనాత్మక దృష్టితో చేస్తున్న మోడీ పాలనను, ఒక విద్వేష పూరిత పాలనను అంతమొందించ డానికి కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతుంది. 1938 లో మాజీ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా వార్తలు రాయడానికి, బ్రిటీష్ పాలకుల దౌర్జన్యాలపై ప్రజలకు తెలియజేయడం కోసం మూడు భాషలలో స్థాపించిన నేషనల్ హెరాల్డ్ పత్రిక ను స్థాపించడం జరిగింది. ఆ సంస్థ కొన్ని రోజుల తర్వాత ఇబ్బందుల్లో కూరుకు పోయినప్పుడు సంస్థలో పనిచేసిన సిబ్బందిని ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో దేశంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల నుండి విరాళాలు సేకరించి ఆ డబ్బుతో సంస్థలో పనిచేసే కార్మికులను ఉద్యోగులను, కాంగ్రెస్ పార్టీ కాపాడడం జరిగింది. ఈ దేశం కోసం ప్రాణాలర్పించి, స్వాతంత్రాన్ని తీసుకువచ్చిన, మహాత్మ గాంధీ, ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ గార్ల త్యాగాల రక్తంతో తడిసిన ఈ నేలమీద మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ కుటుంబం పై, కేంద్ర దర్యాప్తు సంస్థలు అయిన ఈడీ, సి.బి.ఐ., బిజెపి కి అనుబంధ సంస్థగా మారి, సుబ్రమణ్య స్వామి అనే బిజెపి నేత వేసిన అక్రమ కేసుతో 2015లో సుప్రీంకోర్టు కొట్టివేసిన ఈ కేసును తిరగ దొడ్డి ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా రాహుల్ గాంధీ గారికి విచారణ పేరుతో సమన్లు జారీ చేయడం, మూడు రోజుల నుండి గంటలపాటు విచారణ జరుపుతున్నారు, నిజానికి దేశంలో భారత రాష్ట్రపతి ఎన్నికల ఈ ప్రక్రియ ప్రారంభమైంది, కాంట్రాక్టు పద్ధతిన రక్షణ దళంలో నియామకాలు ప్రారంభించిన మోడీ ప్రభుత్వం ఈ విషయాలపై రోజు రోజుకి దేశంలో బాధపడుతున్న కాంగ్రెస్ పార్టీ అడ్డుకుంటుందని భయంతో దేశ ప్రజల దృష్టిని మరల్చడానికి నరేంద్ర మోడీ ప్రయత్నిస్తున్నారు, ఇలాంటి తెలివితక్కువ ప్రధానమంత్రిని ఎందుకు ఎన్నుకున్నామని ఈ దేశ ప్రజలు నేడు సిగ్గుపడుతున్నారు. నరేంద్రమోడీ పాలనలో నిజాయితీ ఉంటే, హేమంత్ బిశ్వ శర్మ , సువెందు అధికారిపై ఉన్న కేసులపై ఎందుకు విచారణ జరపడం లేదు, అవినీతి ఆరోపణలు ఉన్న వారిని బీజేపీలోకి ఎలా చేర్చుకున్నారు. త్వరలో రాహుల్ గాంధీ ఈ దేశానికి ప్రధాని కానున్నారు, అందుకే వారి ప్రతిష్టను దెబ్బతీయాలని ఉద్దేశంతోనే దేశంలో వారికి పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక, తన పార్టీలో ఉన్న వారికి ఒక న్యాయం తన పార్టీపై తనపై వ్యతిరేకంగా మాట్లాడిన వారికి ఒక న్యాయం ఈ విధంగా రాజకీయ కక్ష సాధింపు పరిపాలన కొనసాగిస్తున్న మోడీ ఆగడాలు ఇంక సాగవు, నరేంద్ర మోడీ వెంటనే గాంధీ కుటుంబానికి క్షమాపణలు చెప్పి అక్రమంగా జరుపుతున్న ఈడీ విచారణ నిలిపివేయాలని లేదంటే, ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఒక సైనికుడై మహాత్మా గాంధీని చంపిన గాడ్సే ను పూజించే ఈ బిజెపిని దేశం నుండి తరిమి కొట్టే వరకు విశ్రమించకుండా పోరాడతారని అని అన్నారు. అనంతరం నిరసన చేపడుతున్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు పత్తి కృష్ణ రెడ్డి గార్ల తో పాటు పలువురు నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి, స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కర్ర సత్య ప్రసన్న రెడ్డి ఆధ్వర్యంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ముందు మరియు పలువురు నాయకుల ఆధ్వర్యంలో బస్టాండ్ చౌరస్తా వద్ద మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గ బాధ్యులు మేడిపల్లి సత్యం, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, నాయకులు వైద్యుల అంజన్ కుమార్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, ఎండి తాజ్, కర్ర సత్య ప్రసన్న రెడ్డి, శ్రావణ్ నాయక్ , పత్తి కృష్ణారెడ్డి, నాగి శేఖర్, అబ్దుల్ రెహమాన్, చెర్ల పద్మ, వెన్న రాజ మల్లయ్య, గడ్డం విలాస్ రెడ్డి, బోనాల శ్రీనివాస్, సయ్యద్ అఖిల్, లింగంపల్లి బాబు, కుర్ర పోచయ్య, పింగళి రాకేష్, గూడెపు సారంగపాణి, నిహాల్, విక్టర్, రామిడి రాజి రెడ్డి, తాళ్ల పెల్లి సంపత్ గౌడ్, రామిడి తిరుపతి, దన్ను సింగ్, కొమ్మర రవీందర్ రెడ్డి, యనమల మంజుల, ఇర్ఫాన్, సొల్లు బాబు, మామిడి సత్యనారాయణరెడ్డి, మిట్టపెల్లి కృష్ణయ్య, పులి కృష్ణ, ఎం డి చాంద్, కంది లక్ష్మారెడ్డి, ఇప్ప శ్రీనివాసరెడ్డి, సిహెచ్ అనంతరెడ్డి, గుండారపు శ్రీనివాస్, కంది తిరుపతిరెడ్డి, పరుమల్ల మనోహర్, కాడ శంకర్, సాయిల్ల రాజు, పూదరి శివ గౌడ్, ఎర్ర శ్రీనివాస్, కంరోద్దీన్, షాహిన్ షా, జీలకర్ర రమేష్, శ్యామ్ సుందర్ రెడ్డి, మేకల నరసయ్య, ఆశిక్ పాషా, బాల బద్రి శంకర్, అరుణ్ కుమార్, నూనె గోపాల్ రెడ్డి, కాంపల్లి కీర్తి కుమార్, షబానా మహమ్మద్, పరదాల లింగమూర్తి, సుంకరి గణపతి, నాగుల సతీష్ , రోళ్ల సతీష్, వంగల విద్యాసాగర్, తిరుపతి గౌడ్, హస్త పురం, ఎస్.డి. అజ్మత్, జి.డి. రమేష్, కలీం, కుంభాల రాజ్ కుమార్, హనీఫ్, నదీం, రామారావు, కొల్లూరి కిరణ్, ఎడ్ల భద్రయ్య పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

**- ఎం.ఎస్.పి. జనగామ జిల్లా ఇంచార్జ్ ఇనుముల నర్సయ్య మాదిగ**

**జనగామ జూన్ 16 (ప్రజామంటలు):** ఎస్సీ వర్గీకరణ విషయంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఎం.ఎస్.పి. జనగామ జిల్లా ఇంచార్జ్ ఇనుముల నర్సయ్య మాదిగ అన్నారు.



జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం కొడకండ్ల మండలం లక్ష్మక్కపల్లి గ్రామంలో శుక్రవారం ఎం.ఆర్.పి.ఎస్. జనగామ జిల్లా కన్వీనర్ పైసా రాజశేఖర్ మాదిగ నేతృత్వంలో మాదిగల సంగ్రామ యాత్ర ప్రారంభించి ఆయన మాట్లాడుతూ....ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నదని ఆరోపించారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ మీద సంపూర్ణ అవగాహన కల్పించడం అలాగే రాజకీయ పార్టీల మోసపూరిత వైఖరిని విప్పి చెప్పడం, అంతిమంగా కులం మొత్తం ఐక్యతతో నిలబడి ఎస్సీ వర్గీకరణను సాధించుకోవడానికి చేపట్టవలసిన కార్యాచరణ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ముందుకు పోతున్నామని అన్నారు. మాదిగలకు సాధించిన ఫలితాల గురించి సమాజానికి అందించిన పథకాల గురించి వివరించి భవిష్యత్ రాజకీయ శక్తిగా ఎదగవాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## శనిగరం బీసీ వసతి గృహంలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**హాస్టల్ సంక్షేమ అధికారి, మోరె భద్రయ్య**

**కోహెడ జూన్ 17 (ప్రజామంటలు):** 2022-23 విద్యా సంవత్స రానికి సంబంధించి బిసి, వసతి గృహంలో విద్యార్థుల ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మోరె భద్రయ్య హాస్టల్ సంక్షేమ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం శనిగరం గ్రామంలోని బిసి వసతి గృహంలో 100 సీట్లకు గాను 10 మంది విద్యార్థులు ఉన్నారు. 90 సీట్లు ఖాళీలు గలవు. ఖాళీల వివరములు: బిసి 66, ఎస్సీ 15, ఎస్ టి 4, ఓసి 5, కలవు.మూడవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదివే విద్యార్థులు జూన్ 30 వరకు దరఖాస్తు చేసుకోగలరు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలలో భాగంగా రోజూ రెండు పూటలా పౌష్టికాహారం అందించబడుతుంది. ప్రతి విద్యార్థికి నోట్ బుక్కులు నాలుగు జతల డ్రెస్సులు, కార్పెట్, బెడ్ షీట్, ట్రంకు పెట్టె, ప్లేట్లు మొదలగు సామాగ్రి అందించబడును. ప్యాకెట్ మనీ, లేదా కాస్మోటిక్ చార్జెస్ క్రింద నెల ఒక్కంటికి రూపాయలు 62 ఇవ్వబడును. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ ట్యూటర్ లను నియమించి బోధన చేపించబడును. తల్లిదండ్రుల సమావేశాలు, ఆరోగ్య పరిరక్షణ పర్యవేక్షణ జరుపబడును. వీటితో పాటు విద్యార్థులకు మానసికోల్లాసానికి ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు యోగా చేపించుటలో చొరవ చూపేదము కావున ఇట్టి అవకాశాలను తల్లిదండ్రులు ఉపయోగించుకోగలరు. మీరు మీ పిల్లలను చేర్పించండి. చేర్పించడంలో ఇతరులకు సహకరించండి. అని ఒక ప్రకటనలో మోరె భద్రయ్య చరవాణి నెంబర్ 9849418935, హాస్టల్ సంక్షేమ అధికారి శనిగరం తెలియజేశారు.

# కడుపు మాడిస్తే కటకటాలే

**సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్**

**జగిత్యాల మండల స్థాయి వయోవృద్ధుల వేధింపుల నివారణ అవగాహన సదస్సు**

**జగిత్యాల జూన్ 17 (ప్రజామంటలు):** నవ మాసాలు మోసిన తల్లిని పెంచిన తండ్రిని వృద్ధాప్యంలో నిరాదరణకు గురి చేస్తే కట కటాలు లెక్కించాల్సిందేనని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా టీ ఎన్జీవో సమావేశ మందిరంలో ప్రపంచ వయోధికులపై వేధింపుల నివారణపై అవగాహన వారోత్సవాల సందర్భంగా ఉద్యోగుల, ఉపాధ్యాయులు, కార్మికుల,వివిధ సంఘాల ప్రతినిధుల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ.... వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టం ప్రకారం తల్లిదండ్రులను నిరాదరిస్తే సదరు వ్యక్తులపై చట్ట ప్రకారం మూడు మాసాల జైలు శిక్ష, రూ. 5 వేల జరిమాన డివిజనల్ ట్రిబ్యునల్ చైర్మన్ అయిన రెవెన్యూ డివిజనల్ అధికారి విధిస్తారని ఆ వయోవృద్ధుల పోషణ సంక్షేమ చట్టం పై అవగాహన కల్పించారు. తమ సంఘం ప్రతినిధులను సంప్రదించినా ఆ వయోవృద్ధుల పిల్లలకు కౌన్సెలింగ్ చేస్తామని, వినకుంటే ట్రిబ్యునల్ లో ఫిర్యాదు చేయిస్తామన్నారు. మా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి. నర్సింహారావు ఆధ్వర్యంలో 33 జిల్లాల్లో వయోవృద్ధుల కు సేవలు అందిస్తున్న తీరును వివరించారు. తల్లిదండ్రులను బాధలు పెట్టడం సరికాదని ఈనాటి పిల్లలు రేపటి తల్లిదండ్రులు, వయోవృద్ధులే అవుతారనే విషయం మరచి పోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీ ఎన్జీవో అధ్యక్షుడు భోగ శశిధర్, రెవెన్యూ జిల్లా అధ్యక్షుడు ఎం.డి. వకీల్, సీనియర్ సిటిజెన్స్ జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షులు రఘుపతి, హన్మంత్ రెడ్డి, జగిత్యాల మండల సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజేశ్వర్, యాకుబ్, ప్రకాష్, సత్యనారాయణ వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## లోక్ అదాలత్ ను సద్వినియోగించుకోండి

**- జడ్జి ప్రమీల జైన్**

**ధర్మపురి జూన్ 17 (ప్రజామంటలు):** ఈ నెల 26 న ధర్మపురి కోర్టులో నిర్వహించే లోక్ అదాలత్‌ను కక్షిదారులు వినియోగించుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి డాక్టర్ ప్రమీల జైన్ అన్నారు. రాజీ మార్గం ద్వారా లోక్ అదాలత్ లో పరిష్కరించే కేసుల గురించి సీనియర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మురళీధర్ రావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు తిర మందాస్ సత్యనారాయణ, న్యాయవాదులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రాచకొండ శ్రీనివాస్, సాంబరాజుల కార్తిక్, పొలంపెల్లి లక్ష్మణ్, జాజాల రమేష్, ఎస్ఐ, కిరణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిసి స్టడి సర్కిల్ మంజూరుపై హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల జూన్ 17 (ప్రజామంటలు):** బిసి స్టడి సర్కిల్ మంజూరు పై హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. జిల్లా కు బీసీ స్టడీ సర్కిల్ మంజూరు చేసిన బిసి సంక్షేమ శాఖ మంత్రి వర్యులు గంగుల కమలాకర్ కు ధన్యవాదాలు తెలిపారు. గ్రూప్ 1,2,4 ఉద్యోగాలకు పోటీ పడుతున్న అభ్యర్థుల కోసం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ ఇస్తూ స్టడీ మెటీరియల్ కూడా అందజేస్తారని అన్నారు. శిక్షణ తీసుకునే అభ్యర్థులకు వసతి మరియు భోజన సదుపాయం మోతే రోడ్డులోని తన సొంత భవనం లో శిక్షణ కాలం ఉచితంగా ఇస్తున్నానని తెలిపారు. నియోజకవర్గ యువతి,యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాయికల్, జగిత్యాల పట్టణాలకు చెందిన అభ్యర్థులు మున్సిపల్ కమిషనర్ లకు, జగిత్యాల అర్బన్, రూరల్ మండల, సారంగా పూర్, బీర్ పూర్, రాయికల్ మండల అభ్యర్థులు ఎంపిడిఓ లకు దరఖాస్తులు అందజేయాలని అన్నారు. మరిన్ని వివరాల కోసం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని అలాగే సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9603681993, 8341033333 గా సూచించారు.



## గంగమ్మ తల్లి బోనాల జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే

**జగిత్యాల రూరల్ జూన్ 17 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ లింగం పెట్ లో గల గంగమ్మ తల్లి బోనాల జాతర మహోత్సవానికి హాజరైన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. అనంతరం మాట్లాడుతూ.... గంగమ్మ తల్లి ఆలయం నిర్మాణం ద్వారా లింగం చెరువుకు కొత్త కల వచ్చిందని, లింగం చెరువు అంతర్గాం జగిత్యాల శివారులో పార్కు,ఓపెన్ జిమ్ మరియు సుందరీకరణ పనులు చేపట్టామని త్వరలోనే బోటింగ్ సంబంధించి ఏర్పాటు అవకాశాలపై చర్చిస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జగిత్యాల నియోజక వర్గ పరిధిలో 47 కోట్లతో



దాదాపు 172 చెరువులను బాగు చేసుకున్నామని గంగపుత్రులకు ఉపాధి రీత్యా భాగు పడ్డారని, గతంలో చెరువులు బాగు చేసే ఆలోచన ఎవరికి రాలేదని అన్నారు. దాదాపు మూడు కోట్ల తో చింత కుంట ను మినీ ట్యాంక్ బండ్ మార్చుకున్నామని, పార్క్, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేశామని, పట్టణానికి చుట్టూ ఉన్న చెరువులను సుందరీకరణ పనులు చేపట్టామని, చెరువుల ఆక్రమణకు ప్రభుత్వం,తాను పూర్తి వ్యతిరేకమని గంగ పుత్రులు గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు ఆరుముల్ల నర్సమ్మ, సిరికొండ భారతి రాజయ్య, సిరికొండ పద్మ సింగ రావు, జంబర్తి రాజ్ కుమార్, పంబాల రామ్ కుమార్, నాయకులు సమిండ్ల శ్రీనివాస్, ఎఫ్.సి.ఎస్. డైరెక్టర్ ఆరుముల్ల పవన్, గుమ్ముల అంజయ్య, జుంబర్తి శంకర్, నారాయణ,రమేష్, గంగ రాజం, భీమరాజం, లచ్చం, నర్సయ్య, లక్ష్మణ్, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ అరెస్టుకు బిజెపి నిరసన

**జనగామ జూన్ 17 (ప్రజామంటలు):** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ బాసరలోని ఐఐటీ విద్యార్థుల సమస్యలు తెలుసుకునేందుకు వెళ్లే క్రమంలో కామారెడ్డి జిల్లాలో పోలీసులు చేసిన అరెస్టు కు నిరసనగా జనగామ జిల్లా కేంద్రంలో ఆర్టీసీ చౌరస్తాలో జనగామ జిల్లా బిజెపి



ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆరుట్ల దశమంత రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.... ఐఐటీ విద్యార్థుల సమస్యలు తెలుసుకొని సమస్యలపై పరిష్కారం దిశగా ప్రయత్నం చేసే క్రమంలో బండి సంజయ్ అరెస్టును భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామని, వారిని వెంటనే బేషరతుగా విడుదల చేయాలని, ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజా సమస్యలపై విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటం చేసే నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని, అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని లేని ఎడల జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడ రమేష్, పట్టణ అధ్యక్షులు పవన్ శర్మ, మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి చంద్రగుప్త, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర ఎల్లయ్య, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గుజ్జుల నారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి సంపత్, సందీప్ మధు, జిల్లా ప్రచార కార్యదర్శి పెద్దోజు జగదీష్, పట్టణ ఉపాధ్యక్షులు జయంతి విజయ్, యువ మోర్చా నాయకులు కోట వినోద్ క్రాంతి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## నిర్మాతగా ఎంట్రీ ఇస్తున్న పూరీ తనయ పవిత్ర

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో బద్రి సినిమా తీసి ఒక్కసారిగా టాలీవుడ్‌లో సంచలనం సృష్టించారు పూరి జగన్నాథ్. ఆ తర్వాత పక్కా మాస్ ఎంటర్‌టైనర్స్ తీస్తూ డాషింగ్ డైరెక్టర్‌గా అసాధారణమైన క్రేజ్‌ను సంపాదించుకున్నారు. దర్శకుడిగా మాత్రమే కాకుండా సొంత సంస్థలను స్థాపించి సినిమాలను నిర్మిస్తున్నారు పూరి. అయితే, ఇప్పుడు పూరి తనయ పవిత్ర టాలీవుడ్‌లో నిర్మాతగా ఎంట్రీ ఇవ్వబోతుందని వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే, పూరి కొడుకు ఆకాష్ పూరి హీరోగా పరిచయమై నెమ్మదిగా నిలదొక్కుకునేందుకు ప్రయత్నిస్తున్నాడు. తండ్రి దర్శకత్వంలోనే 'మెహబూబా' సినిమాతో హీరోగా మారిన ఆకాష్, ఆ తర్వాత 'రొమాంటిక్' సినిమాతో వచ్చి ఆకట్టుకున్నాడు. ఈ సినిమాలు సక్సెస్ కాకపోయినా కూడా పర్ఫార్మెన్స్ పరంగా ఆకాష్ మంచి పేరు తెచ్చుకున్నాడు.ఈ క్రమంలోనే పూరి కూతురు పవిత్ర ప్రొడక్షన్ వైపు అడుగులు వేయబోతుందట. ప్రస్తుతం ఛార్మితో కలిసి పూరి కనెక్ట్స్ బ్యానర్‌ను స్థాపించిన పూరి, భారీ బ్జడెట్ చిత్రాలను నిర్మిస్తున్నారు. ఈ సంస్థ నుంచి ఇదే ఏడాది విజయ్ దేవరకొండ – అనన్య పాండే జంటగా నటించిన పాన్ ఇండియా చిత్రం 'లైగర్' రాబోతోంది. అలాగే, పూరి డ్రీమ్ ప్రాజెక్ట్ 'జనగణమన' విజయ్ దేవరకొండతో రూపొందిస్తున్న సంగతి తెలిసిందే. ఈ పాన్ ఇండియన్ సినిమాలో పూజా హెగ్డే హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ మూవీని వచ్చే ఏడాది రిలీజ్ చేసునున్నారు. అయితే, పూరి కనెక్ట్స్ నిర్మాణ సంస్థ బాధ్యతలను పవిత్రకు అప్పగించబోతున్నట్టు టాక్ వినిపిస్తోంది.

## ఏజెంట్ ద్వారా హిట్ కోసం అఖిల్ చూపు

అక్కినేని నట వారసుడు అఖిల్ కమర్షియల్ హిట్టు కోసం ఎంతగానో ఎదురుచూస్తున్నాడు. కెరీర్ ఆరంభం నుంచి వరుస ఎలాపుల్లో ఉన్న అఖిల్‌కు 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్' కాస్త ఊరటనిచ్చింది. కానీ ఈ చిత్రం అఖిల్‌కు మాత్రం కమర్షియల్ హిట్టును ఇవ్వలేకపోయింది. దాంతో ఈ సారి ఎలాగైనా బ్లాక్‌బస్టర్ హిట్టు కొట్టాలని సురేందర్ రెడ్డితో చేతులు కలిపాడు. ప్రస్తుతం వీళ్ళ కాంబోలో తెరకెక్కుతున్న చిత్రం 'ఏజెంట్'. అఖిల్ ఈ చిత్రం కోసం పూర్తిగా మేకోవర్ అయినట్లు గతంలో విడుదలైన పోస్టర్‌లను చూస్తే తెలుస్తుంది. కండలు తిరిగిన దేహంతో అఖిల్ 'రా ఏజెంట్'గా ఈ చిత్రంలో కనిపించనున్నాడు. పాన్ ఇండియా సినిమాగా తెరకెక్కుతున్న ఈ చిత్రం అగస్టు 12న విడుదల కానున్నట్లు మేకర్స్ గతంలోనే ప్రకటించారు. అయితే తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం ఏజెంట్ చిత్రం వాయిదా పడనుందట. ఈ చిత్రం అనౌన్స్ చేసినప్పటి నుండి షూటింగ్‌కు అంతరాయం కలుగుతూనే ఉంది.



ఇప్పటికే షూటింగ్ పలుమార్లు వాయిదా పడుతూ వచ్చింది. ఇక ఈ చిత్రంలో యాక్షన్ సన్నివేశాలు ప్రధానంగా ఉండటంతో షూటింగ్‌కు చాలా సమయం పడుతుందట. దాంతో చిత్ర బృందం విడుదల తేదీని వాయిదా వేయాలని భావిస్తుందట. దీనిపై త్వరలోనే అధికారికంగా ప్రకటన రానున్నట్లు టాక్. మలయాళ స్టార్ మమ్ముట్టి కీలక పాత్రలో నటిస్తున్న ఈ చిత్రాన్ని ఏకే ఎంట్టంల్గ÷నమెంట్స్ బ్యానర్‌తో కలిసి సురేందర్ రెడ్డి స్వీయ నిర్మాణంలో తెరకెక్కిస్తున్నాడు. అఖిల్‌కు జోడీగా సాక్షి వైద్య హీరోయిన్‌గా నటిస్తుంది. ఇటీవలే అఖిల్ మనాలీ షెడ్యూల్‌లో దిగిన ఫోటోలను షేర్ చేసిన విషయం తెలిసిందే.



## బాసర త్రిబుల్ ఐటీ విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**జగిత్యాల జూన్ 17 (ప్రజామంటలు):** బాసర ఐఐఐటీ విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జగిత్యాల జిల్లా బహుజన సమాజ్ పార్టీ పక్షాన జిల్లా ఇన్చార్జ్ చిర్ర శంకర్, ఇంచార్జ్ (2) మద్దెల నారాయణ లు డిమాండ్ చేశారు. శుక్రవారం బిఎస్పీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు శాంతియుత నిరసన ధర్నా చేపట్టి అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. నాయకులు రెగ్యులర్ విసిని నియమించాలని, టీచింగ్ నాన్–టీచింగ్ సిబ్బందిని నియమించాలని, సాంకేతికపరమైన సిబ్బందిని నియమించాలని, విద్యార్థులకు మౌలిక పరమైన వసతులను వెంటనే కల్పించాలని, సాంకేతికపరమైన పరికరాలను, సామాగ్రిని విద్యార్థులకు అందించాలని, పెంచిన ఆర్టీసీ ఛార్జీలను తగ్గించాలని డిమాండ్స్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి సంపత్ కుమార్, ధర్మపురి నియోజకవర్గ ఇన్చార్జి లు తడగొండ నాగరాజ్, నక్క విజయ్, జగిత్యాల నియోజక వర్గ ఇన్చార్జి బిరుదులు లక్ష్మణ్, సుద్దాల సృజన్, ఉపాధ్యక్షుడు దొబ్బల వేణు, జనరల్ సెక్రెటరీ నాగరాజు, బివిఫ్ జిల్లా కన్వీనర్ కల్లేపెల్లి తిరుపతి, పెగడపల్లి మండల అధ్యక్షుడు నక్క గంగాధర్, వెలగటూరు మండల అధ్యక్షుడు బచ్చల స్వామి, తడగొండ కార్తీక్, శైలేందర్, జగిత్యాల మండల అధ్యక్షుడు వడ్లూరి ప్రసాద్, గంగిడి సాలయ్య, మల్యాల మండల బాధ్యుడు నివాస్ లతో పాటు 50మంది పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్రిపుల్ ఐటి విద్యార్థులకు సంఘీభావంకు వెళుతున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

### బాసర వెళ్లకుండా అరెస్ట్ చేసిన పోలీసులు

**జగిత్యాల, జూన్ 17 (ప్రజామంటలు):** త్రిపుల్ ఐటి విద్యార్థులకు సంఘీభావం తెలిపేందుకు బాసర వెళ్తున్న మాజీ మంత్రి, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ని నిర్మల్ పోలీసులు అడ్డుకున్నారు. పెద్ద ఎత్తున పోలీసులు మార్గమధ్యలో నిర్మల్ జిల్లా నర్సాపూర్ వద్దకు చేరుకొని ఎమ్మెల్సీ వాహనాన్ని అడ్డుకుని జీవన్ రెడ్డిని బాసర వెళ్లకుండా అరెస్ట్ చేసి పోలీస్



స్టేషన్ కు తీసుకెళ్లారు. గత మూడు రోజులుగా బాసర త్రిబుల్ ఐటీ విద్యార్థులు నిరసన చేస్తుండగా వారికి సంఘీభావం తెలపడానికి శుక్రవారం బాసర వెళుతున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని నిర్మల్ జిల్లా నర్సాపూర్ పోలీసులు మార్గమాధ్యలో అడ్డుకొని పోలీసు స్టేషన్ కు తీసుకెళ్లడాన్ని జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, జగిత్యాల కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కళ్ళేపెల్లి దుర్గయ్య, కౌన్సిలర్ నక్క జీవన్, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్, అల్లాల రమేష్ రావు, తదితరులు ఖండించారు. ఈసందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్షాలను అణచివేయాలని చూస్తుందని ఇది ఎంతమాత్రం సరికాదన్నారు. పోలీసులు వ్యవహారిస్తున్న తీరును తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు.

## కమల్‌తో పనిచేయడమే గిఫ్ట్ అన్న అనిరుధ్



సుమారు నాలుగేళ్ల తర్వాత బాక్సాఫీస్ వద్ద సందడి చేశాడు లోక నాయకుడు కమల్ హాసన్. ఆయన తాజాగా నటించిన విక్రమ్ మూవీ బ్లాక్‌బ్లస్టర్ హిట్‌గా నిలిచింది. ఇప్పటి వరకు ఈ మూవీ వరల్డ్ వైడ్‌గా రూ. 300 కోట్లు వసూళు చేసింది. కమల్ స్వయంగా నిర్మించిన ఈ మూవీ భారీ హిట్ అందుకోవడంతో ఆయన ఫుల్ ఖుషిలో ఉన్నాడు. విక్రమ్ ఇంతపెద్ద హిట్ అయినందుకు ఇందులో భాగమైన చిత్రం యూనిట్‌కు ఖరీదైన బహుమతులు ఇచ్చిన సింగతి తెలిసిందే. ఈ సినిమా విజయంలో పాటలు, సంగీతం కూడా ముఖ్య పాత్ర పోషించాయి. అయితే ఈ సినిమాకు అద్భుతమైన సంగీతం అందించిన అనిరుద్ రవిచందర్‌కు మాత్రం కమల్ ఏ గిఫ్ట్ ఇవ్వలేదట. ఈ విషయాన్ని అనిరుధ్ స్వయంగా వెల్లడించాడు. విక్రమ్ సక్సెస్ నేపథ్యంలో ఇటీవల అనిరుధ్ రవిచందర్ ఓ చానల్‌తో ముచ్చటించాడు. ఈ సందర్భంగా విక్రమ్ సక్సెస్‌కి కమల్ సర్ అందరికి గిఫ్ట్స్ ఇస్తున్నారు.. మరి ఆయన నుంచి మీకు గిఫ్ట్ ఏం రాలేదా? అని అడగడంతో అనిరుధ్ ఇలా స్పందించాడు.'కమల్ హాసన్ సర్ నుంచి నాకు ఎలాంటి బహుమతి అందలేదు. అసలు ఆయనతో పని చేసే అవకాశం రావడమే నాకు పెద్ద గిఫ్ట్. ఇంకా సపరేట్‌గా ఎలాంటి గిఫ్ట్ అవసరం లేదు' అంటూ సమాధానం ఇచ్చాడు. కాగా ఈ మూవీ దర్శకుడు లోకేశ్ కనగరాజుకు కోటీ విలువ చేసే లెక్సాస్ లగ్జరీ కారును కమల్ బహుమతిగా ఇవ్వగా.. డైరెక్షన్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసిన 13 మందికి బైక్‌లు ఇచ్చాడు. ఇక ఇందులో కీ రోల్ పోషించిన హీరో సూర్య రూ. 60 లక్షలు విలువ చేసే రోలెక్స్ వాచ్ కానుక ఇచ్చాడు. ఇక మరో ప్రధాన పాత్రలు పోషించిన య్‌సేతుపతి, ఫాహద్ ఫాజిల్‌లకు కూడా ఆయన ఎలాంటి కానుకలు ఇవ్వలేదని తెలుస్తోంది.

## ఇక కమర్షియల్ సినిమాలపై దృష్టి: రానా

రానా అంటేనే ప్రయోగాలు. లీడర్తో కెరీర్ బిగిన్ చేసినప్పటి నుంచి ఈ దగ్గుబాటి హీరో కొత్తదారిలో వెళ్లే ప్రయత్నమే చేసాడు. అతని సినిమాలు డిఫరెంట్ గా ఉంటాయి. క్యారెక్టర్స్ ఇంకాస్త కొత్తగా కనిపిస్తాయి. ప్రతిసారి కొత్త కథను చెప్పేందుకు ట్రై చేస్తూ వచ్చాడు. అందుకు కారణం తనకంటూ ఓ ప్రత్యేకమైన ఫ్యాన్ ఫాలోయింగ్ లేదని రానా ఫిక్స్ కావడమే. కానీ విరాటపర్వం చేస్తున్న సమయంలో తనకున్న ఫ్యాన్ ఫాలోయింగ్ అర్థమైంది. అభిమానులు ఏం కోరుకుంటున్నారో అర్థమైంది. అందుకే ఫ్యాన్స్ కోసం ఇకపై ప్రయోగాలు చేయను, విరాటపర్వం మాత్రమే లాస్ట్ అంటూ అని ప్రీరిలీజ్ ఈవెంట్‌లో మాట ఇచ్చాడు. ఇకపై కమర్షియల్



సినిమాలు మాత్రమే చేస్తానంటున్నాడు. ఇప్పటి వరకు రానా చేసిన జర్నీలో ఎన్నో వైవిధ్యమైన పాత్రలు చేశాడు.బాహుబలిలో భల్లాలదేవ, రుద్రమదేవిలో చాలుక్య వీరభద్ర, నేనే రాజు నేనే మంత్రిలో జోగేంద్ర, భీమ్లా నాయక్ లో డేనియల్ శేఖర్ రోల్స్ రానాకు చాలా మంచిపేరు తెచ్చిపెట్టాయి. ఇకపై కంప్లీట్ గా హీరోగా మారి తాను కూడా మూవీస్ ఫర్ ఫ్యాన్స్ ట్రెండ్ ఫాలో అవుతానంటున్నాడు. మరి ఏ జానర్ చిత్రాలతో రానా అలరిస్తాడో చూడాలి.

## జైలర్‌గా వస్తున్న రజనీకాంత్

తలైవా రజనికాంత్ 169వ చిత్రానికి రెడీ అవుతున్న విషయం తెలిసిందే. బీస్ట్ చిత్రం ఫేమ్ నెల్సన్ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ చిత్రానికి జైలర్ అనే టైటిల్‌ను ఖారారు ఈ మేరకు టైటిల్ పోస్టర్‌ను విడుదల చేశారు మేకర్స్. కత్తికి రక్తపు మరకలతో పోస్టర్ రూపొందించారు. జైలు నేపథ్యంలో రూపొందే ఈ మూవీని ప్రతిష్టాత్మక బ్యానర్ సన్ పిక్చర్స్‌పై కళానిధి మారన్ నిర్మిస్తున్నండగా.. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు.సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా రూపొందనున్న కొత్త చిత్రానికి పవర్ ఫుల్ టైటిల్‌ను చిత్ర బృందం ప్రకటించింది. టాలెంటెడ్ డైరెక్టర్ నెల్సన్ దిలీప్ కుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ సన్ పిక్చర్ ఈ సినిమాను ఎంతో ప్రతిష్టాత్మకంగా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుంది. అయితే, తాజాగా ఈ మూవీ టైటిల్‌ను మేకర్స్ అనౌన్స్ చేశారు.సూపర్ స్టార్ 169వ చిత్రానికి 'జైలర్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ మేరకు తాజాగా టైటిల్ పోస్టర్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. ఇక ఈ పోస్టర్‌లో రక్తంతో తడిసిన ఓ పెద్ద కత్తి వేలాడదీయబడి ఉండటం ఆసక్తికరంగా ఉంది. ఈ టైటిల్‌ను బట్టి రజినీ సినిమాలో జైలర్‌గా కనిపిస్తారని అర్థం అవుతుంది. జైలులోని ఖైదీల నేపథ్యంలో ఈ సినిమా ఉంటుందనే టాక్ కూడా వినిపిస్తోంది. అంతేకాదు, భారీ స్థాయిలో యాక్షన్ సీక్వెన్స్ కూడా ఉంటాయని తెలుస్తుంది. కోలీవుడ్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ 'జైలర్' సినిమాకు సంగీతం అందిస్తున్నాడు. మాజీ ప్రపంచసుందరి ఐశ్వర్య రాయ్ రజనీకి జంటగా నటించబోతుందనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఈ జంట శంకర్ రూపొందించిన 'రోబో'లో నటించిన సంగతి తెలిసిందే. మరి జైలర్ మూవీలో ఐశ్వర్య రాయ్ హీరోయిన్‌గా నటిస్తుందా లేదా అనేది కూడా త్వరలో క్లారిటీ వస్తుంది. 'కబాలి' నుంచి 'అణ్ణాత్త' వరకు రజినీ నటించిన ఏ సినిమా ఆశించిన విజయాన్ని అందుకోలేదు. మరి 'జైలర్'తో అయినా సూపర్ స్టార్ సాలిడ్ హిట్ దుకుంటారేమో చూడాలి.




## సర్కారి వారి పాటతో అభిమానుల హుషార్

### థియేటర్‌లో మ...మ..మహేశ్ పాటకు స్టెప్పులు

సూపర్ స్టార్ మహేష్‌బాబు ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'సర్కారు వారి పాట'అభిమానుల్లో జోష్ నింపింది.ఈ చిత్రంలో మహేష్‌బాబు క్యారెక్టరైజేషన్, ఎనర్జీ గత చిత్రాలకు భిన్నంగా ఉంది. యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రం మే 12న విడుదలై మిక్స్ టాక్ తెచ్చుకుంది. కానీ కలెక్షన్లలో



మాత్రం జోరు చూపించింది. మహేష్ కెరీర్‌లోనే హైయెస్ట్ ఓపెనింగ్స్ సాధించిన చిత్రంగా సర్కారు వారి పాట నిలిచింది. ఈ చిత్ర విజయంలో పాటలు కూడా కీలకపాత్ర పోషించాయి. తమన్ స్వర పరిచిన అన్ని పాటలకు శ్రోతల నుండి విశేష స్పందన వచ్చింది. ముఖ్యంగా ఈ చిత్రంలోని 'మ.. మ.. మహేషా' అనే మాస్ బీట్‌కు థియేటర్‌లలో ప్రేక్షకులు తెగ ఎంజాయ్ చేశారు. తాజాగా ఈ వీడియో సాంగ్‌ను మేకర్స్ యూట్యూబ్‌లో విడుదల చేశారు. శ్రీకృష్ణ, జోనితా గాంధీ ఆలపించిన ఈ పాటకు అనంత శ్రీరామ్ సాహిత్యం అందించాడు. ఈ పాటలో మహేష్, కీర్తి సురేష్ డ్యాన్స్‌కు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఇటీవలే విడుదలైన మురారి వా, పెన్నీ వీడియో సాంగ్స్ మిలియన్ల వ్యూస్‌ను సొంతం చేసుకున్నాయి. యాక్షన్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని 14రీల్స్ ఎంట్టంల్గ÷నమెంట్స్, మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లతో కలిసి మహేష్ స్వీయ నిర్మాణంలో తెరకెక్కించాడు. సముద్రఖని ప్రతినాయకుడి పాత్రలో నటించాడు.ప్రస్తుతం ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్‌లో పే పర్ వ్యూ పద్ధతిలో స్ట్రీమింగ్ అవుతుంది. అయితే జూన్23 నుండి ప్రైమ్ సబ్‌స్క్రైబర్‌లకు ఈ చిత్రం ఉచితంగా అందుబాటులోకి రానుంది.

## మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలి

**హుస్నాబాద్ జూన్ 17 (ప్రజామంటలు):** హుస్నాబాద్ ఆదర్శ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీదేవి అధికారుల బలం చూపిస్తూ పాఠశాల ప్రారంభం నుంచి ఇక్కడే పనీ చేస్తూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి తన



సొంత ఇమేజ్ పెంచుకునే ప్రయత్నాలు చేస్తూ వ్యక్తిగత పోకడలతో రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన స్కూల్ యూనిఫామ్ బాగాలేదని ఆ యూనిఫామ్ లను ఏండ్ల తరబడి పాఠశాల బీరువాలో పెట్టిన సంగతీ తెలిసిందే. శ్రీదేవీ సొంత సెలక్షన్ కీ విద్యార్థుల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పాఠశాలలో విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ పాఠశాలలో పనీ చేస్తున్న ఇతర సిబ్బంది విద్యార్థులను చితకబాది అనేక విధాలుగా బాధలకు గురి చేసిన ఏ మాత్రం పట్టించుకోకుండా వ్యవహారించడం బాధాకరమని పాఠశాల పెద్ద పంతులమ్మా అంటే పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని బుజ్జగిస్తు భుజం తట్టి ముందుకు నడిపేలా ఉండాలి గానీ భయపెడుతూ చిత్రహింసలకు పాల్పడుతూ బెదిరింపుల పూనుకున్నా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీదేవిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జనగాం రాజ్ కుమార్ హుస్నాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి డిఏఓ భిక్షపతికి వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ నాయకులు జాగిరి సాయి , ఎఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చింతకింది కుమార్, దామిడి శివ , వేముగంటి వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఖాజీపేట,వరంగల్ స్టేషన్లలో భద్రత పెంపు

### కేంద్రం ఆదేశాలతో మొహరించిన బలగాలు

**వరంగల్,జూన్17:** సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో తీవ్ర విధ్వంసం చేటు చేసుకోవడంతో రైల్వేస్టేషన్లలో పోలీసులు భద్రత పెంచారు. అగ్నిపథ్ నిరసనలు తెలంగాణను సైతం తాకాయి. ఇవాళ బస్సులపై ఆర్మీ అభ్యర్థులు రాళ్లు రువ్వారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో రెండు రైలు బోగీలకు నిప్పంటించారు. దీంతో సికింద్రాబద్ లో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో కేంద్ర హోంశాఖ దేశ వ్యాప్తంగా పలు రైల్వే జోన్లకు అత్యవసర ఆదేశాలు జారీ చేసింది. ఈమేరకు కాజీపేట రైల్వే జంక్షన్, వరంగల్ రైల్వేస్టేషన్ల వద్ద భారీ భద్రత ఏర్పాటు చేశారు. రైల్వే స్టేషన్ల వద్ద అదనపుల బలగాల మోహరించాయి. రైల్వే పోలీసులతో పాటు సివిల్ పోలీసులతో భద్రత కల్పిస్తున్నారు. భద్రత పెంచి, నిఘా కట్టుదిట్టం చేయాలని శాఖాధిపతులు, సెక్రెటరీలకు కేంద్ర హోంశాఖ ఆదేశించింది. ఆర్మీలో ప్రవేశపెట్టనున్న అగ్నిపద్ కు వ్యతిరేకంగా ఆందోళనల నేపథ్యంలో కాజీపేట రైల్వే స్టేషన్ లో ఆర్పీఎఫ్, జీఆర్పీఎఫ్ స్థానిక పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. అనుమానితులను స్టేషన్ లోకి రాకుండా స్థానిక పోలీసులు అడ్డుకుంటున్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com